వీలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న

ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 313 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | మే 2025 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|





# శాలివాహన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్ర మరియు తెలంగాణ న్యాయవాదుల డైరీ ప్రారంభం


ముఖ్య అతిథులుగా పాల్గొన్న తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, తరిగొప్పుల అమరేందర్ హైకోర్టు న్యాయవాది ఇటుకల వీరయ్య, చేతరాసి రాజు,' డీఎస్పీ శ్రీనివాస్ రావు తదితరులు



రంగారెడ్డి జిల్లా

శాలివాహన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఇటుకల వీరయ్య మరియు చేతరాసిరాజు సమక్షంలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ న్యాయవాదుల డైరీ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి మరియు అమరేందర్, చేతరాసి రాజు, డీఎస్పీ శ్రీనివాస్ రావు గారు కార్యక్రమంలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ న్యాయవాదుల డైరీ ని ఘనంగా ప్రారంభించడం. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, తరిగొప్పుల అమరేందర్ హైకోర్టు న్యాయవాది ఈ కార్యక్రమంలో చాలామంది న్యావాదులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలపడం జరిగింది తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి గారు మాట్లాడుతూ కార్యక్రమానికి పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఇలాంటి మరెన్నో కార్యక్రమాల్లో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ న్యాయవాదులు పాల్గొనాలని చెప్పడం జరిగింది .ఎల్లప్పుడూ చట్టాన్ని గౌరవిస్తూ న్యాయం వైపు నడవాలని న్యావాదులను కోరడం జరిగింది





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 313 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | మే 2025 | వెల : రూ 10/-




## అగ్నివీరుడికి కన్నీటి వీడ్కోలు

- సైనికలాంఛనాలతో మురళీనాయక్ అంత్యక్రియలు పూర్తి
- పవన్ కల్యాణ్ సహా పలువురు ప్రముఖులు హాజరు

**అనంతపురం**
భారత్‌కు పాకిస్తాన్‌తో జరిగిన పోరాటంలో అమరుడైన వీర సైనికుడు మురళీ నాయక్ అంత్యక్రియలు ఆదివారం అశ్రునాయనాల నడుమ పూర్తయ్యాయి. మురళీ నాయక్ భౌతికకాయానికి ఆయన స్వగ్రామమైన శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండాలో సైనిక లాంఛనాలతో అంత్య క్రియలు నిర్వహించారు. వీర జవాన్‌ను కడసారి చూసేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు.

-మిగతా 3లో




# బుల్లెట్లు వస్తే.. మిస్సైల్స్‌తో సమాధానం

## ఆపరేషన్ సిందూర్ ముగియలేదు

- త్రివిధ దళాలకు ప్రధాని స్పష్టీకరణ
- తాజా పరిస్థితులపై ఉన్నతస్థాయి సమీక్ష
- పీవోకేను అప్పగించాలి : అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో ప్రధాని మోడీ
- సమస్య పరిష్కారానికి ఇరు దేశాలతో చర్చిస్తా : డోనాల్డ్ ట్రంప్
- పార్లమెంటును సమావేశపరచండి : ప్రధానికి రాహుల్ లేఖ
- నేడు హాట్‌లైన్‌లో భారత్ పాక్ చర్చలు

**న్యూఢిల్లీ**
పాకిస్తాన్ ఒక్క తూటా పేల్చినా.. మీరు క్షిపణితో సమాధానమివ్వండని భారత త్రివిధ దళాలకు ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగిసిపోలేదనీ, పాక్ కాల్పులు జరిపితే.. భారత్ కూడా కాల్పులు జరుపుతుందని అన్నారు. కాల్పుల విరమణపై పాక్

-మిగతా 3లో



## దళాల దెబ్బ రావల్పిండికి తెలిసొచ్చింది

- సరిహద్దు స్థావరాల పైనే చర్యలు తీసుకోలేదు..
- పాక్, పీఓకేలోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా దాడులు
- కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ**
భారత దళాల శక్తి ఏ పాటిదో రావల్పిండిలోని పాకిస్తాన్ సైనిక ప్రధాన కార్యాలయానికి తెలిసొచ్చిందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ అధ్యక్షతన ఆదివారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశం అనంతరం రాజ్‌నాథ్ ఈ వ్యాఖ్య చేశారని పీటీఐ వార్తా సంస్థ పేర్కొన్నది. లక్నోలోని ఉత్తరప్రదేశ్ రక్షణ

-మిగతా 3 లో



## కాల్పుల విరమణను ట్రంప్ ఎలా ప్రకటిస్తారు?

- ప్రత్యేక పార్లమెంట్ సమావేశం ఏర్పాటు చేయాలి
- ప్రధాని మోడీకి లోక్‌సభ, రాజ్యసభ
- ప్రతిపక్షనేతలు రాహుల్, ఖర్గే లేఖలు

**న్యూఢిల్లీ**
ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్-పాక్ మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంతో పాటు దేశ భద్రతపై చర్చించేందుకు వెంటనే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి

-మిగతా 3లో



## ప్రజలను మోసం చేస్తోన్న కాంగ్రెస్

### మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్**
రాష్ట్రంలో అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు కూడా అదే అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించిన సాగునీటి ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చేసిన

-మిగతా 3 లో

# ఎప్‌సెట్ టాపర్లు అబ్బాయిలే

## ఇంజినీరింగ్ టాప్ టెన్‌లోనూ వారే

- ఏపీకి చెందిన పల్లా భరత్ చంద్ర టాపర్
- అగ్రికల్చర్, ఫార్మసీ టాప్‌టెన్‌లో ఒక్కరే అమ్మాయి
- మేడ్చల్‌కు చెందిన సాకేత్‌రెడ్డి ప్రథమం
- ఇంజినీరింగ్‌లో 73.26 శాతం, అగ్రికల్చర్‌లో 87.82 శాతం అర్హత
- ఫలితాలు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్**
రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఎప్‌సెట్ (ఎంసెట్) రాతపరీక్షల ఫలితాలను ఆదివారం ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో విడుదల చేశారు.

-మిగతా 3లో







## దేశాభివృద్ధిలో సాంకేతిక రంగం కీలకం

- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- ఐఐసీటీలో అట్టహాసంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు

**హైదరాబాద్**
ప్రపంచానికి నూతన సాంకేతికతను అందించడంలో సీఎస్ఐఆర్ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ఆదివారం నేషనల్ ఆకాడమీ ఆఫ్ సైన్స్, హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో.. ఐఐసీటీలో నిర్వహించిన నేషనల్ టెక్నాలజీ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశాభివృద్ధిలో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం అత్యంత కీలక పాత్రను పోషిస్తుందన్నారు. ప్రపంచం ఎదుర్కొంటున్న

-మిగతా 3లో



## చర్చలకు సిద్ధం

### రష్యా, ఉక్రెయిన్ ప్రకటన

**మాస్కో/కీవ్ :**
అమెరికా అండదండలతో రష్యాతో కయ్యానికి కాలు దువ్విన ఉక్రెయిన్ ఎట్టకేలకు దిగొచ్చింది. రష్యా సైనిక ఆపరేషన్, ఉక్రెయిన్ డ్రోన్ దాడుల నేపథ్యంలో ఇరు దేశాల సరిహద్దు ప్రాంతాల్లో ప్రజలు

-మిగతా 3 లో

## కాశ్మీర్ సమస్య పరిష్కరిస్తా..




- వాణిజ్యం పెంచుకుంటా..
- డొనాల్డ్ ట్రంప్ ప్రకటన

**న్యూఢిల్లీ,**
భారత్- పాకిస్తాన్‌తో తమ వాణిజ్యాన్ని మరింత పెంచుకుంటామని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. తమ జోక్యంతోనే ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ సాధించామంటూ ఇదివరకే గొప్పలు చెప్పుకున్న ట్రంప్..అమెరికా అసలు లక్ష్యమేంటో ఆదివారం మరో ప్రకటన ద్వారా వెల్లడించారు. వెయ్యేళ్ల కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తాము

-మిగతా 3లో

## రాష్ట్రంలో మరో ఐదు రోజులు వర్షాలు..

- పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ



**హైదరాబాద్,**
రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు కురుస్తుండగా ఐదురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మూ డు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు తక్కువగా నమోద య్యే అవకాశముందని వెల్లడించింది. ఈ నెల 13,14న ఆదిలాబాద్, నిర్మ ల్, నిజామాబాద్, సిద్దిపేట, యాదాద్రి-భువనగిరి, మేడ్చల్, వికారాబాద్,

-మిగతా 3లో

# ఐదుగురు సైనికులను కోల్పోయాం


**- త్రివిధ దళాధికారులు**
**-కొన్ని పాక్ జెట్‌లను కూల్చివేశాం..**




**న్యూఢిల్లీ 11 మే-ప్రజా స్వేచ్ఛ**
ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్ సైనిక దాడులను భారత్ ధీటుగా ఎదుర్కొన్నదని భారత త్రివిధ దళాల అధికారులు తెలిపారు. ఈ క్రమంలో పాకిస్థాన్‌కు చెందిన కొన్ని ఆధునిక ఫైటర్ జెట్‌లను కూల్చివేసినట్లు చెప్పారు. పాక్ దాడుల్లో ఐదుగురు సైనికులను కోల్పోయినట్లు వివరించారు. పదుల సంఖ్యలో పౌరులకు ప్రాణ నష్టం జరిగిందని అన్నారు. మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్, లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, ఎయిర్ మార్షల్ ఏకే భారతి, వైస్ అడ్మిరల్ ఏఎన్ ప్రమోద్ ఆదివారం మీడియాతో మాట్లాడారు. పాకిస్థాన్ ఆక్రమిత జమ్ముకశ్మీర్ (పీవోకే)తోపాటు పాకిస్థాన్‌లోని 9 ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై దాడి కోసమే మే 7న 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించినట్లు చెప్పారు. కేవలం ఉగ్రవాద స్థావరాలనే ధ్వంసం చేశామని అన్నారు. పాక్ సైనిక స్థావరాలతోపాటు పౌరుల జోలికి వెళ్లలేదని స్పష్టం చేశారు. ఉగ్రవాద స్థావరాల ధ్వంసంలో అనుకున్న లక్ష్యాలను సాధించినట్లు ఆధారాలతో సహా వివరించారు. వంద మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యాయరని వెల్లడించారు.కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్ సైన్యం దాడులను ఉధృతం చేసిందని భారత త్రివిధ దళాల అధికారులు తెలిపారు. డ్రోన్లు, యూవీలతో దాడులతో పాటు సరిహద్దుల్లో కాల్పుల తీవ్రత పెరిగిందని చెప్పారు. దీంతో ధీటుగా సమాధానం ఇచ్చామన్నారు. ఎయిర్ డిఫెన్స్‌తో డ్రోన్లు, యూవీలను కూల్చివేసినట్లు తెలిపారు. మరోవైపు సరిహద్దులో ఉద్రిక్తతలు రెచ్చగొట్టవద్దన్న సందేశం ఇచ్చేందుకు పాకిస్థాన్ సైనిక స్థావరాలపై దాడులు చేసినట్లు త్రివిధ దళాల అధికారులు తెలిపారు. పాక్ ఎయిర్ బేస్‌లకు భారీ నష్టం కలిగించినట్లు చెప్పారు. ఎఫ్ 16 వైమానిక స్థావరాలు, శిక్షణా కేంద్రాలు, వైమానిక రక్షణ విభాగాలు, కమాండ్ హబ్‌లను విజయవంతంగా లక్ష్యంగా చేసుకుని ఖచ్చితమైన దాడులు జరిగాయని ధృవీకరించారు. పాకిస్థాన్‌కు చెందిన కొన్ని ఆధునిక ఫైటర్ జెట్‌లను కూల్చివేశామని అన్నారు. భారత భూభాగంపైకి రాకుండా వాటిని అడ్డుకోవడంతో శిథిలాల ఆధారాలు మన వద్ద లేవన్నారు. అలాగే సుమారు 40 మంది పాక్ సైనికులు మరణించి ఉంటారని అంచనా వేశారు. కాగా, పాక్ దాడుల్లో భారత్ సైనిక స్థావరాలకు ఎలాంటి నష్టం జరుగలేదని త్రివిధ దళాల అధికారులు తెలిపారు. పాక్ కాల్పుల్లో ఐదుగురు సైనికులను కోల్పోయినట్లు చెప్పారు. బాధిత సైనిక కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు. పాకిస్థాన్ భారత పౌరులను లక్ష్యంగా చేసుకున్నదని ఆరోపించారు. దీంతో పదుల సంఖ్యలో పౌరులకు ప్రాణ నష్టం జరిగిందని వివరించారు. బాధిత కుటుంబాలకు కలిగిన లోటు తీర్చలేనిదని అన్నారు.

# పుతిన్‌తో ప్రత్యక్ష చర్చలకు సిద్ధం..


**-ఉక్రెయిన్ అధ్యక్షుడి ప్రకటన**



**11 మే-ప్రజా స్వేచ్ఛ**
రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో ప్రత్యక్ష చర్చలకు తాను సిద్ధమని ఉక్రెయిన్ అధ్యక్షుడు వాలోదిమిర్ జెలెన్స్కీ ప్రకటించారు. అయితే ఇస్తాంబుల్ వేదికగా చర్చలకు పుతిన్ ఆహ్వానించిన విషయాన్ని ఆయన నేరుగా ప్రస్తావించలేదు. కానీ 'ఎట్టకేలకు రష్యా యుద్ధం ముగించే విషయాన్ని పరిశీలిస్తోంది' అని పేర్కొన్నారు. చాలా రోజుల నుంచి ప్రపంచం మొత్తం ఇందుకోసమే ఎదురు చూస్తోందన్నారు.యుద్ధం ముగింపులో మొదటి అడుగు కాల్పుల విరమణే అని జెలెన్స్కీ పేర్కొన్నారు. ఈ మారణకాండను ఒక్కరోజు కొనసాగించడంలో కూడా అర్థం లేదని వ్యాఖ్యానించారు. రష్యా కాల్పుల విరమణ ధ్రువీకరణ కోసం ఎదురు చూస్తున్నామని, రష్యా ప్రతినిధులను కలిసేందుకు ఉక్రెయిన్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. కాగా సోమవారం నుంచి మొదలయ్యే 30 రోజుల కాల్పుల విరమణను రష్యా ఉల్లంఘిస్తే.. మరిన్ని ఆంక్షలు విధించేందుకు సిద్ధంగా ఉన్నట్లు బ్రిటన్ ప్రధాని స్టార్మర్ సహా పలువురు యూరప్ దేశాల అధినేతలు హెచ్చరిస్తున్నారు. ఇదిలావుంటే కీవ్‌తో ప్రత్యక్ష చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. ఈ మేరకు ఇస్తాంబుల్‌ను చర్చల వేదికగా ప్రకటించారు. ఈ చర్చల ద్వారా పూర్తిస్థాయి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే తాము మానవతా దృక్పథంతో ఉక్రెయిన్‌కు చెందిన ఇంధన వనరులపై దాడులను ఆపేశామని, ఈస్టర్ కాల్పుల విరమణ, 'విక్టరీ డే' కాల్పుల విరమణ వంటివి ప్రకటించామని గుర్తుచేశారు.


# ఢిల్లీ ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలు రద్దు..

**-నిలిచిన 100 విమాన సర్వీసులు**



**న్యూఢిల్లీ 11 మే-ప్రజా స్వేచ్ఛ**
భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఢిల్లీ ఎయిర్‌పోర్టు ( నుంచి రాకపోకలు సాగించే విమాన సర్వీసులను ఆదివారం రద్దు చేశారు. ఎయిర్‌పోర్టు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. అదేవిధంగా దేశంలోని ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లోగల 32 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు. ఇవాళ ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు మొత్తం 100 విమాన సర్వీసులు రద్దయ్యాయి.దేశీయ విమాన సర్వీసుల్లో 52 అవుట్ గోయింగ్ సర్వీసులు, 44 ఇన్ కమింగ్ సర్వీసులు రద్దయ్యాయి. అదేవిధంగా ఒక అంతర్జాతీయ అవుట్ గోయింగ్ విమాన సర్వీసు రద్దయ్యింది. ఈ విషయాన్ని ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ (DIAL) వర్గాలు వెల్లడించాయి. అయితే ఢిల్లీ ఎయిర్‌పోర్టు కార్యకలపాలు సాధారణంగానే సాగుతున్నాయని, అయితే ఎయిర్‌స్పేస్ డైనమిక్స్‌లో మార్పులు, పెరిగిన భద్రతా చర్యలవల్ల.. కొన్ని విమానాల షెడ్యూళ్లు, సెక్యూరిటీ చెక్ పాయింట్ ప్రాసెసింగ్ వేళలు ప్రభావితమయ్యాయని పేర్కొంది. దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఆపరేట్ చేస్తోంది. ఇది దేశంలోనే అత్యంత రద్దీ విమానాశ్రయం. శనివారం భారత్–పాకిస్థాన్ దేశాలు కాల్పుల విరమణకు అంగీకారం తెలిపాయి. అయితే ఈ అంగీకారం కుదిరిన కాసేపటికే పాకిస్థాన్ మాట తప్పింది. ఆర్ఎస్ పుర సెక్టార్‌లో భారత సైన్యంపై దాడికి పాల్పడింది. ఈ దాడిని తిప్పికొట్టే క్రమంలో ఇద్దరు ఆర్మీ జవాన్‌లు, ఒక ఎయిర్‌ఫోర్స్ జవాన్, ఒక బీఎస్ఎఫ్ ఎస్ఐ వీర మరణం పొందారు.

# ఆపరేషన్ సిందూర్‌లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతం..!



**న్యూఢిల్లీ 11 మే-ప్రజా స్వేచ్ఛ**
ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా 100 మందికి పైగా ఉగ్రవాదులను అంతమొందించినట్లు భారత డీజీఎంవో లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ వెల్లడించారు. సరిహద్దు అవతల ఉన్న ఉగ్రవాద శిబిరాలను కచ్చితమైన ఆధారాలతో గుర్తించి, స్పష్టమైన ఆధారాలతో 9 ఉగ్రవాద శిబిరాలపై దాడులు నిర్వహించి నేలమట్టం చేసినట్లు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం డీజీఎంవో రాజీవ్ ఘాయ్ ఎయిర్‌మార్షల్ ఏకే భారతి, వైస్ అడ్మిరల్ ప్రమోద్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ ఘాయ్ మాట్లాడుతూ.. పహల్గాం దాడి తర్వాత ఉగ్రవాదులకు బలమైన సమాధానం చెప్పాలన్నదే ఆపరేషన్ సిందూర్ లక్ష్యమని స్పష్టం చేశారు. పాకిస్థాన్ భూభాగంపై చేసిన దాడులను వీడియోలు, శాటిలైట్ చిత్రాలతో సహా విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. 9 ఉగ్రవాద స్థావరాలపై దాడులు జరిపి 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టినట్టు పేర్కొన్నారు. "ఆ తొమ్మిది ఉగ్రవాద కేంద్రాలపై జరిగిన ఈ దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు మరణించారు. 814 హైజాక్, పుల్వామా పేలుడులో పాల్గొన్న యూసుఫ్ అజార్, అబ్దుల్ మాలిక్ రవూఫ్, ముదాసిర్ అహ్మద్ వంటి హైలెవల్ టార్గెట్లు ఉన్నాయి. దాడుల తర్వాత వెంటనే పాకిస్తాన్ నియంత్రణ రేఖ వద్ద ఉల్లంఘనలకు పాల్పడింది. విచక్షణా రహిత కాల్పుల వల్ల దురదృష్టవశాత్తూ పౌరులు, గ్రామాలు, గురుద్వారా వంటి మతపరమైన ప్రదేశాలను లక్ష్యంగా చేసుకున్నారు. విషాదకరమైన ప్రాణనష్టం జరిగింది. భారత వైమానిక దళం దాడులలో ప్రధాన పాత్ర పోషించింది రాజీవ్ ఘాయ్ తెలిపారు. ఇక ఈ నెల 8, 9వ తేదీన రాత్రి భారత్‌పై పాకిస్తాన్ గగనతల దాడికి ప్రయత్నించిందని పేర్కొన్నారు. డ్రోన్లు, మానవరహిత విమానాలు భారత్ వైపు దూసుకొచ్చాయి. వాటన్నింటిని భారత వైమానిక దళ రక్షణ వ్యవస్థ సమర్థవంతంగా తిప్పికొట్టిందన్నారు. ఈ క్రమంలో భారత్‌వైపు ఎలాంటి నష్టం లేకుండా దాడులు చేశామన్నారు. ఇండియా వైపు దూసుకొచ్చిన ప్రతీ డ్రోన్‌ను నిర్వీర్యం చేశామన్నారు. లాహోర్, గుజ్రన్‌వాలా రాడార్ కేంద్రాలను ధ్వంసం చేశామన్నారు. మొత్తంగా మూడు రోజులపాటు కొనసాగిన దాడుల్లో 35 నుంచి 40 మంది పాకిస్తాన్ సైనికులు చనిపోయినట్లు అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు.


# బ్రహ్మోస్ క్షిపణితో జైష్ ప్రధాన కార్యాలయం ధ్వంసం!



**ఢిల్లీ 11 మే-ప్రజా స్వేచ్ఛ**
పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా మే 7న 'ఆపరేషన్ సిందూర్' కోడ్ నేమ్‌తో భారత్ చేపట్టిన సైనిక దాడుల్లో బ్రహ్మోస్ క్షిపణిని వినియోగించినట్లు నిర్ధారణ అయ్యింది. పాకిస్థాన్‌లోని బహవల్‌పూర్‌లో ఉన్న జైష్–ఎ–మొహమ్మద్ (జేఏఎమ్) ఉగ్రవాద ప్రధాన కార్యాలయాన్ని బ్రహ్మోస్ క్షిపణితో ధ్వంసం చేసినట్లు తెలుస్తున్నది. దీనికి సంబంధించిన ఆధారాలు వెలుగులోకి వచ్చాయి. రాజస్థాన్‌లోని బికనీర్ సమీపంలో బ్రహ్మోస్ క్షిపణి బూస్టర్, ఇతర భాగాల శకలాలు లభించాయి.గా, భారత్, పాకిస్థాన్ సరిహద్దుకు సమీపంగా ఉన్న మారుమూల ప్రాంతం నుంచి బ్రహ్మోస్ క్షిపణి శిథిలాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్ ఉగ్రస్థావరాలపై జరిగిన సైనిక దాడుల్లో బ్రహ్మోస్ క్షిపణిని భారత్ వినియోగించినట్లు స్పష్టమైంది. అయితే ఆర్మీ వర్గాలు దీనిని ధృవీకరించలేదు. మరోవైపు 'ఆపరేషన్ సిందూర్' కోడ్ నేమ్‌తో భారత్ చేపట్టిన సైనిక దాడుల్లో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లోని తొమ్మిది కీలక ఉగ్రవాద స్థావరాలు ధ్వంసమయ్యాయి. సుమారు వంద మంది ఉగ్రవాదులు ఈ దాడుల్లో మరణించినట్లు ఆర్మీ అధికారులు వెల్లడించారు.


# గాజాలో 9మంది మృతి..

**మహిళలు, పిల్లలే అధికం**



**గాజా 11 మే-ప్రజా స్వేచ్ఛ**
గాజాపై ఇజ్రాయిల్ అమానుషదాడులు కొనసాగుతున్నాయి. శనివారం రాత్రి నుండి ఆదివారం వరకు ఇజ్రాయిల్ చేపట్టిన దాడుల్లో తొమ్మిమంది మరణించారు. వారిలో అధికంగా మహిళలు, పిల్లలు ఉన్నారని స్థానిక ఆరోగ్య అధికారులు తెలిపారు. దక్షిణ నగరమైన ఖాన్‌యూనిస్‌లోని తాత్కాలిక శిబిరాలపై రెండు దాడులు జరిపింది. ఈ దాడుల్లో ఇద్దరు పిల్లలు సహా వారి తల్లిదండ్రులు మరణించారు. మూడవదాడిలో మరో పిల్లాడు మరణించాడని, మరో ఏడుగురు గాయపడ్డారని నాజర్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ఈ దాడులపై ఇజ్రాయిల్ స్పందించాల్సి వుంది. పదివారాలుగా గాజాలోకి సాయం వెళ్ల కుండా ఇజ్రాయిల్ అడ్డుకుంది. ఆహారం, మందులు మరియు ఇతర నిత్యావసరాలతో కూడిన దిగుమతులను రాకుండా అన్ని దారులను మూసివేసింది. ఆహార నిల్వలు తగ్గిపోతున్నాయని సహాయక బృందాలు పేర్కొన్నాయి. ఆకలితో అధికమంది మరణించవచ్చని హెచ్చరిస్తున్నాయి. సాయం అందేలా చూడాల్సిందిగా ఇజ్రాయిల్‌పై ఒత్తిడి పెంచాలని ప్రపంచదేశాలను కోరుతున్నాయి.

# భారత్-పాక్ కాల్పుల విరమణను స్వాగతించిన పోప్ లియో



**వాటికన్ సిటీ 11 మే-ప్రజా స్వేచ్ఛ**
భారత్–పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణను పోప్ లియో ఆదివారం స్వాగతించారు. పోప్‌గా ఇటీవలే ఎన్నికైన లియో తన మొదటి ఆదివారం మధ్యాహ్నం ఆశీర్వాదం ఇచ్చారు. సెయింట్ పీటర్స్ బసిలికా లాగ్గియా నుంచి పోప్ లియో మాట్లాడుతూ ఈ కాల్పుల విరమణను స్వాగతించారు. అలాగే, 'రాబోయే చర్చల ద్వారా, త్వరలో శాశ్వత ఒప్పందం కుదుర్చుకోవాలని నేను ఆశిస్తున్నాను' అని తెలిపారు. అలాగే ఉక్రెయిన్‌లో న్యాయమైన, శాశ్వత శాంతిని నెలకొల్పడానికి పిలుపునిచ్చారు. గాజాలో తక్షణ కాల్పుల విరమణకూ పోప్ లియో పిలుపునిచ్చారు. గాజా, ఇజ్రాయిల్‌ల్లో ఉన్న బందీలను విడుదల చేసిన మానవతా సహాయం అందించాలని కోరారు. 'ఇంకెప్పుడూ యుద్ధం వద్దు' అని పోప్ స్పష్టం చేశారు. 80 ఏళ్ల క్రితం రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, నేడు కూడా ప్రపంచాన్ని నాశనం చేస్తున్న సంఘర్షణలను పోప్ ఖండించారు. నేడు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సంఘర్షణలను 'ముక్కలుగా మూడో ప్రపంచ యుద్ధం' అని పోప్ అభివర్ణించారు. అలాగే ఆదివారం మదర్స్ డే సందర్భంగా తల్లులకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఆదివారం వాటికన్ సిటీ ప్రత్యేక కోలహాలంతో నిండిపోయింది. మార్చింగ్ బ్యాండ్లతో నిండిన జనసమూహం..అభినందనలు, సంగీతంతో వీధుల్లో సందడి చేసింది. చాలా మంది యాత్రీకులు తమ స్వదేశాల జెండాలను పట్టుకున్నారు. వివిధ ప్రత్యేక బృందాలకు పోప్ లియో శుభాకాంక్షలు తెలిపారరు

# అగ్నివీరుడికి కన్నీటి వీడ్కోలు

(మొదటి తరువాయి)

మురళీనాయక్ వ్యవసాయ క్షేత్రం వరకు దారి పొడవునా మురళీ నాయక్ అమర్ రహే

నినాదాలు హోరెత్తాయి. అంత్యక్రియలు జరిగే ప్రాంతంలో సైనికాధికారులు గన్ సెల్యూట్‌తో గౌరవ వందనాన్ని అందించారు. అనంతరం జాతీయ పతకాన్ని మురళీనాయక్ తండ్రికి అందజేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, అనిత, అనగాని సత్య ప్రసాద్, సవితమ్మ, సత్యకుమార్ యాదవ్ తదితరులు మురళీనాయక్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

**అండగా ఉంటాం : ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

మురళీ నాయక్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ హామీ ఇచ్చారు. ఐదు ఎకరాల పొలంతోపాటు, 300 గజాల ఇంటి స్థలం కేటాయిస్తామని ప్రకటించారు. అంతేకాకుండా తాను వ్యక్తిగతంగా రూ.25 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేస్తానని తెలిపారు.

**భౌతికకాయాన్ని మోసిన నారా లోకేశ్**

వీర మరణం పొందిన మురళీ నాయక్ భౌతికకాయం ఉన్న శవ పేటికను స్వయంగా నారా లోకేశ్ మోశారు. అంతకు ముందు మురళీనాయక్ భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..మురళీనాయక్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అదేవిధంగా ఆయన జ్ఞాపకార్థం గ్రామంలో స్మారక స్థూపం నిర్మిస్తామని తెలిపారు. గ్రామస్తుల కోరిక మేరకు కల్లితండా పేరును మురళీ నాయక్ తండాగా మారుస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున రూ.50 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందిస్తామని, మురళీనాయక్ తండ్రికి ఉద్యోగం కల్పిస్తామని చెప్పారు.

# బుల్లెట్లు వస్తే.. మిస్సైల్స్‌తో సమాధానం

(మొదటి తరువాయి)

తన చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. భారత్, పాకిస్తాన్ దేశాలు కాల్పుల విరమణను ప్రకటించిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి తాజా పరిస్థితిని సమీక్షించారు. న్యూఢిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, త్రివిధ దళాల అధిపతులు హాజరయ్యారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్‌చౌహాన్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా మోడీ.. ఆక్రమిత కాశ్మీర్‌ను భారత్‌కు అప్పగించడం, ఉగ్రవాదులను సరెండర్ చేయడంపైనే పాకిస్తాన్‌తో తమ చర్చలు ఉంటాయని చెప్పినట్టు తెలుస్తోంది. పీవోకేను భారత్‌కు అప్పగించడం తప్ప పాక్‌కు మరో గత్యంతరం లేదని, ఉగ్రవాదులను అప్పగిస్తేనే తాము వాళ్లతో మాట్లాడుతామని తేల్చి చెప్పినట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రధాని మోడీ తాజా వ్యాఖ్యల నేపథ్యంలో సోమవారం రెండు దేశాల సైనికాధికారుల మధ్య చర్చలు ఎలా ఉండబోతున్నాయనేది చర్చనీయాంశంగా మారింది. ఉద్రిక్తతల నివారణలో ఈ చర్చలు కీలకం కానున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇదిలావుండగా భారత వైమానిక దళం ఆదివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓ పోస్ట్ పెట్టింది. 'ఆపరేషన్ సిందూర్‌లో తనకు అప్పగించిన పనిని భారత వైమానిక దళం కచ్చితత్వంతో, నైపుణ్యంతో విజయవంతంగా నెరవేర్చింది. జాతి లక్ష్యాలకు అనుగుణంగా ఆపరేషన్‌ను ఉద్దేశ పూర్వకంగా, వివేకవంతంగా నిర్వహించింది' అని తెలిపింది. ఆపరేషన్ ఇప్పటికీ కొనసాగుతున్నందున తగిన సమయంలో పూర్తి వివరాలు అందజేస్తామని చెప్పింది. ఊహాగానాలకు ఆస్కారం ఇవ్వొద్దని, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దని కోరింది.

**సైనిక కమాండర్లకు పూర్తి అధికారాలు**

పాకిస్తాన్ ఉల్లంఘనలకు పాల్పడిన పక్షంలో తగిన చర్యలు తీసుకునేందుకు సైనిక కమాండర్లకు పూర్తి అధికారాలు అప్పగించారు. పశ్చిమ సరిహద్దులలో నెలకొన్న భద్రతా పరిస్థితిని సైనిక దళాల ప్రధానాధికారి (సీఓఎఎస్) జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆదివారం సమీక్షించారు. 'ఈ నెల 10వ తేదీన డీజీఎం లు ఒక అవగాహనకు వచ్చారు. దీనిని ఉల్లంఘించేలా పాకిస్తాన్ చర్యలకు పాల్పడితే వాటిని ఎదుర్కొనేందుకు సైనిక కమాండర్లకు సీఓఎఎస్ పూర్తి అధికారాలు కల్పించారు' అని సైనిక దళాలకు చెందిన ప్రజా సంబంధాల డైరెక్టర్ జనరల్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

**కాశ్మీర్ సమస్యపై చర్చిస్తా : ట్రంప్**

కాశ్మీర్ సమస్యకు వేయి సంవత్సరాల తర్వాతైనా పరిష్కారం దొరుకుతుందా అని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అనుమానం వ్యక్తం చేశారు. అయితే ఈ విషయంపై రెండు దేశాలతో చర్చిస్తానని ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయన ట్రూత్ సోషల్‌లో ఓ పోస్ట్ పెట్టారు. కాల్పుల విరమణ ప్రకటించిన రెండు దేశాల నాయకత్వాలను ట్రంప్ అభినందించారు. భారత్, పాకిస్తాన్‌తో వాణిజ్యాన్ని పెంచుకోవాలని ఆశిస్తున్నట్టు ప్రకటిం చారు. దీనిపై ఇంకా చర్చలు జరగలేదని చెప్పారు.

**ఇక యుద్ధం వద్దు : పోప్**

కాల్పుల విరమణను పోప్ లియో 14 స్వాగతించారు. పోప్‌గా ఎన్నికైన తర్వాత ఆయన తొలిసారిగా ఆదివారం నాడు సందేశాన్ని అందిస్తూ ఇక యుద్ధం వద్దని విజ్ఞప్తి చేశారు. ప్రపంచానికి శాంతిని ప్రసాదించాలని తాను భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొనాలని, గాజాలో కాల్పుల విరమణ జరగాలని, హమాస్ వద్ద ఉన్న ఇజ్రాయిల్ బందీలు తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు.

**భయాందోళనను వీడని సరిహద్దు ప్రాంతాల ప్రజలు**

ప్రస్తుతానికి పరిస్థితి సద్దుమణిగినప్పటికీ సరిహద్దు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలలో భయాందోళనలు వీడలేదు. కొన్ని రోజుల తరబడి కొనసాగిన కాల్పులు, డ్రోన్ దాడులు వారిని ఇప్పటికీ వెంటాడుతూనే ఉన్నాయి. కాశ్మీర్‌లోని సరిహద్దు గ్రామాల బారాముల్లాలోని యురి నుంచి బందిపొరాలోని గురెజ్ వరకూ%ౌ%పరిస్థితులు క్రమేపీ కుదుటపడుతున్నాయి. శనివారం రాత్రి ఎలాంటి కాల్పులు జరగలేదని కుప్వారాకు చెందిన స్థానికుడొకరు తెలిపారు. ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపిన సరిహద్దు గ్రామాల ప్రజలు ఇప్పుడిప్పుడే స్వస్థలాలకు చేరుకుంటున్నారు. శతఘ్నుల పేలుళ్లు, డ్రోన్ల దాడులతో అట్టుడికిపోయిన పంజాబ్, రాజస్థాన్ గ్రామాలు కూడా ఇప్పుడు ఊపిరి పీల్చుకుంటున్నాయి. శనివారం నుంచి జమ్మూలోని ఉధంపూర్‌లో ఎలాంటి ఉల్లంఘనలు జరగలేదని అధికారులు తెలిపారు.

# ఎప్‌సెట్ టాపర్లు అబ్బాయిలే

ఈ ఫలితాల్లో అబ్బాయిలే టాప్ ర్యాంకులను సాధించారు. టాప్ టెన్ ర్యాంకుల్లో ఇంజినీరింగ్ విభాగంలో పది మంది అబ్బాయిలే ఉండడం గమనార్హం. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో తొమ్మిది మంది అబ్బాయిలుంటే, ఒక్కరే అమ్మాయి ఉన్నారు. ఇంజినీరింగ్ విభాగం టాప్ టెన్ ర్యాంకర్లలో ముగ్గురు ఏపీ విద్యార్థులున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో టాప్ పది ర్యాంకుల్లో అందరూ తెలంగాణ విద్యార్థులే ఉండడం గమనార్హం. ఇంజినీరింగ్ విభాగంలో 150.058429 మార్కులతో ఏపీలోని మన్యం జిల్లా పార్వతీపురానికి చెందిన పల్లా భరత్ చంద్ర మొదటి ర్యాంకు సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో 141.688297 మార్కులతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన సాకేత్‌రెడ్డి పెద్దక్కగారి ప్రథమ ర్యాంకును పొందారు. ఇంజినీరింగ్ విభాగానికి 2,20,326 మంది దరఖాస్తు చేస్తే, 2,07,190 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. వారిలో 1,51,779 (73.26 శాతం) మంది అర్హత సాధించారు. ఇందులో 94,109 మంది అమ్మాయిలు దరఖాస్తు చేయగా, 88,139 మంది పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 65,120 (73.88 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. 1,26,217 మంది అబ్బాయిలు దరఖాస్తు చేస్తే, 1,19,051 మంది పరీక్ష రాశారు. వారిలో 86,659 (72.79 శాతం) మంది అర్హత సాధించారు. ఇంజినీరింగ్ విభాగంలో అబ్బాయిల కంటే అమ్మాయిలు 1.09 శాతం మంది అధికంగా ఉత్తీర్ణులయ్యారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగానికి సంబంధించి 86,762 మంది దరఖాస్తు చేయగా, 81,198 మంది పరీక్ష రాశారు. వారిలో 71,309 (87.82 శాతం) మంది అర్హత పొందారు. ఇందులో 65,469 మంది అమ్మాయిలు దరఖాస్తు చేస్తే, 61,331 మంది పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 54,166 (88.32 శాతం) మంది అర్హత సాధించారు. 21,293 మంది అబ్బాయిలు దరఖాస్తు చేయగా, 19,867 మంది పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 17,143 (86.29 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులోనూ అబ్బాయిల కంటే అమ్మాయిలు 2.03 శాతం మంది అధికంగా అర్హత పొందారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మెన్ ఇటిక్యాల పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, జేఎన్టీయూ హైదరాబాద్ వీసీ టి కిషన్ కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ కె వెంకటేశ్వరరావు, ఎప్‌సెట్ కన్వీనర్ బి డీన్‌కుమార్, కోకన్వీనర్ విజరుకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చర్చలకు సిద్ధం

(మొదటి తరువాయి)

తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు ఇరు దేశాధినేతలు సయోధ్యకు సన్నద్ధమవుతున్నారు. చర్చలకు సిద్ధమని ప్రకటించారు. ఉక్రెయిన్‌ను కట్టడి చేసేందుకు మూడేళ్లుగా తాము సాగిస్తున్న సైనిక పోరాటానికి ముగింపు పలకడానికి కీవ్‌తో ప్రత్యక్ష చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని రష్యా అధ్యక్షులు పుతిన్ ప్రకటించారు. ఇప్పటికే తాము మానవతా దృక్పథంతో ఉక్రెయిన్‌కు చెందిన ఇంధన వనరులపై దాడులను ఆపేశామని, ఈస్టర్ కాల్పుల విరమణ, 'విక్టరీ డే' కాల్పుల విరమణ వంటివి ప్రకటించామని పుతిన్ తెలిపారు. అయినప్పటికీ ఆ సమయాల్లో ఉక్రెయిన్ ఈ ఒప్పందాలను ఉల్లంఘించి.. 524 వైమానిక డ్రోన్‌లు, 45 సముద్ర డ్రోన్‌లు, అనేక పాశ్చాత్య క్షిపణులతో రష్యాపై దాడి చేసిందని చెప్పారు. తమ సైన్యం కీవ్ దాడులను తిప్పి కొట్టిందని తెలిపారు. కాల్పుల విరమణ ఒప్పందం జరగాలంటే ఉక్రెయిన్ నాటోలో సభ్యత్వం ఆలోచనలను విరమించుకోవాలని, తాము ఆక్రమించిన ఉక్రెయిన్ భూభాగాల నుంచి వారి బలగాలను ఉపసంహరించుకోవాలని పుతిన్ డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన కొత్తలో ఇరు దేశాలు సంధి కోసం ముసాయిదా ఒప్పందాన్ని చేసుకున్నాయి. నాటి ఒప్పందం గురించి పుతిన్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. అప్పట్లో సంధి చర్చలు విరమించుకుంది తాము కాదని..ఉక్రెయిన్ వాటి నుంచి వైదొలిగిందన్నారు. ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణకు ప్రయత్నాలు చేసినందుకుగాను అమెరికా, భారత్ చైనా, బ్రెజిల్, ఇతర మధ్యప్రాచ్య, ఆఫ్రికన్ దేశాలకు ఆయన కతజ్ఞతలు తెలియజేశారు.

# కాశ్మీర్ సమస్య పరిష్కరిస్తా..

(మొదటి తరువాయి)



మధ్యవర్తిత్వం వహిస్తామని చెప్పారు. అదే సమయంలో భారత్, పాక్ దేశాలతో వాణిజ్య అవకాశాలను గణనీయంగా పెంచుకుంటామని అసలు విషయాన్ని నిస్సిగ్గుగా అదే ప్రకటనలో వెల్లడించారు. మధ్యవర్తిత్వం పేరిట జోక్యాన్ని పెంచుకొని అనేక దేశాల మధ్య ఆరని చిచ్చులా ఘర్షణలు రాజేసిన అమెరికా ఇప్పుడు భారత్, పాక్ విషయంలోనూ అదే ప్రయత్నం చేస్తోందని పలువురు విమర్శకులు హెచ్చరించారు. ట్రంప్ తాజా పోస్టుపై భారత్ ప్రభుత్వం, అమెరికా విదేశాంగ శాఖ కూడా స్పందించలేదు. అయితే 'వెయ్యి సంవత్సరాల' భారత్-పాకిస్తాన్ వివాదం గురించి ట్రంప్ తప్పుగా ప్రస్తావించడం ఇదే మొదటిసారి కాదు. 2019లో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం వహించడానికి సహాయం చేయమని ప్రధాని మోడీ అభ్యర్థించారని ట్రంప్ తెలిపారు. అయితే అప్పట్లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో దీన్ని ఖండించింది.

## దళాల దెబ్బ రావల్పిండికి తెలిసొచ్చింది

(మొదటి తరువాయి)

పారిశ్రామిక కారిడార్‌లో బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి తయారీ యూనిట్ ప్రారంభ కార్యక్రమానికి రాజ్‌నాథ్ వర్చువల్‌గా హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ%ౌ% సరిహద్దుకు రెండు వైపులా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నూతన భారత్ సమర్థవంతమైన చర్యలు తీసుకుంటుందని ప్రధాని మోడీ స్పష్టం చేశారని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ ఉద్దేశం పాకిస్తాన్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడం మాత్రమే కాదనీ, ఉగ్రవాద వ్యతిరేక చర్యలపై ప్రపంచానికి సందేశమివ్వడం కూడా అని చెప్పారు. భారత సాయుధ దళాలు ధైర్య సాహసాలను మాత్రమే ప్రదర్శించలేదనీ, పాక్‌పై చర్యల విషయంలో సంయమనం కూడా పాటించాయని అన్నారు. "మేము సరిహద్దు పక్కన ఉన్న స్థావరాలపై మాత్రమే చర్యలు చేపట్టలేదు. భారత సైనిక దళాల దెబ్బల శబ్దం పాకిస్తాన్ సైనిక దళాల ప్రధాన కార్యాలయం ఉన్న రావల్పిండి కూడా విన్నది" అని ఆయన వ్యాఖ్యానించారు. పాక్, పాక్ ఆక్రమితక కాశ్మీర్ (పీఓకే)లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా దాడులు జరిపామన్నారు. పౌరులకు హాని కలిగించలేదని చెప్పారు.

# కాల్పుల విరమణను ట్రంప్ ఎలా ప్రకటిస్తారు?

(మొదటి తరువాయి)

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే వేర్వేరుగా లేఖలు రాశారు. ప్రతిపక్షాల తరపున లేఖ రాస్తున్నట్టు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణపై అమెరికా అధ్యక్షుడు తొలుత ప్రకటించడంపై పార్లమెంట్‌లో చర్చించాలని రాహుల్ తన లేఖలో డిమాండ్ చేశారు. రాబోయే సవాళ్లను ఎదుర్కోవడానికి మన సమిష్టి సంకల్పాన్ని ప్రదర్శించడానికి ఇది ఒక అవకాశమన్నారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల నిర్వహణ డిమాండ్‌ను ప్రధాని మోడీ తీవ్రంగా పరిగణిస్తారని విశ్వసిస్తున్నట్టు ఆశాభావం వ్యక్తం చేశారు. పహల్గాంలో ఉగ్రవాద దాడి నేపథ్యంలో పార్లమెంట్ ఉభయసభల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఏప్రిల్ 28న లేఖ రాసినట్టు మల్లికార్జున ఖర్గే తన లేఖలో గుర్తు చేశారు. తాజా పరిణామాల దృష్ట్యా పహల్గాం ఉగ్రవాదం, ఆపరేషన్ సిందూర్, భారత్ పాకిస్తాన్ కాల్పుల విరమణ, అమెరికా ప్రకటనలపై చర్చించడానికి పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అన్ని ప్రతిపక్ష పార్టీల ఏకగ్రీవ అభ్యర్థనను లోక్‌సభ ప్రతిపక్ష నేత లేఖలో రాసినట్టు గుర్తు చేశారు. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా తాను ఈ అభ్యర్థనను సమర్థిస్తున్నట్టు స్పష్టం చేశారు.

## ప్రజలను మోసం చేస్తోన్న కాంగ్రెస్

(మొదటి తరువాయి)

వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సీతారామ ప్రాజెక్టుకు కేంద్ర జల వనరుల సంఘం, హైడ్రాలజీ అనుమతులున్నా.. ఆ విషయాన్ని మరుగుపరిచిన కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి 2018లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం సీడబ్ల్యూసీకి డీపీఆర్ సమర్పించిందనీ, 2021లో 113.795 టీఎంసీల నీటి లభ్యతకు ఆమోదం లభించిందని వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 6.74 లక్షల ఎకరాలకు సాగునీటితోపాటు ఆ జిల్లాలోని పరిశ్రమలకు, తాగునీటి కోసం సీతారామ ప్రాజెక్టుకు రూపకల్పన చేశామని తెలిపారు. తమ హయాంలో ఆ ప్రాజెక్టుకు సంబంధించి 90 శాతం పనులను పూర్తి చేస్తే%ౌ%నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ కేసులతో వాటిని అడ్డుకునేందుకు ప్రయత్నించిందని హరీశ్ వాపోయారు. ఈ అంశాలన్నింటిపై అవగాహన లేని మంత్రి ఉత్తమ్ 'ప్రాజెక్టుకు అనుమతులు లేవు అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ హయాంలోని సాగునీటి విజయాలను కాంగ్రెస్ తన ఘనతగా చెప్పుకోవటం హాస్యాస్పదమని విమర్శించారు.

సీఎం అహంభావానికి నిదర్శనం ఇప్పటి వరకూ ఏ ముఖ్యమంత్రి విడుదల చేయని విధంగా సీఎం రేవంత్%ౌ% ఎప్‌సెట్ పరీక్షా ఫలితాలను తన ఇంటి నుంచి విడుదల చేయటం ఆయన అహంభావానికి నిదర్శమని హరీశ్‌రావు మరో ప్రకటనలో పేర్కొన్నా రు. పాలన మీద, విద్యార్థుల మీద ఆయనకున్న చులకన భావానికి ఇది నిదర్శమని విమర్శించారు. ప్రజా పాలన అంటే ఇదేనా? అని ప్రశ్నించారు.

## దేశాభివృద్ధిలో సాంకేతిక రంగం కీలకం

(మొదటి తరువాయి)

ఎన్నో సవాళ్లకు పరిశోధన, సాంకేతికత పరిష్కారం చూపుతుందన్నారు. అనంతరం ఏఐజీ హాస్పిటల్ చైర్మన్, పద్మ విభూషణ్ గ్రహీత డా.డీ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అధునాతన వైద్య విధానంలో జీర్ణాశయంలోని సూక్ష్మజీవులు ఎంతో కీలకమని, వీటిపైనే మనిషి రోగ నిరోధకత, జీవక్రియలు, ఆయురారోగ్యాలు ఆధారపడి ఉన్నాయన్నారు. మనిషి మనుగడను ప్రభావితం చేసే జీర్ణాశయ సూక్ష్మజీవుల నిర్వహణ లోపంతో ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. వీటిని అధ్యయనం చేసినైట్లైతే నిత్యం ఎదురయ్యే ఆరోగ్య సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ఐఐసీటీ డైరెక్టర్ డా.శ్రీనివాస్ రెడ్డి, సీసీఎంబీ డైరెక్టర్ డా.వినయ్ కుమార్, ఎన్‌జీఆర్ఐ డైరెక్టర్ డా.ప్రకాష్ కుమార్, సైంటిఫిక్ అడ్వైజరీ కౌన్సిల్-నేషనల్ అకాడమీ సైంటిఫిక్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ డా.సీహెచ్ మోహన్‌రావు, సీఎల్ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మరో ఐదు రోజులు వర్షాలు..

(మొదటి తరువాయి)

సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ-గద్వాల.. జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 50 నుంచి 60 కి.మీ వేగంతోఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ జారీచేసింది. రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 38.2డిగ్రీలు, కనిష్టంగా 23.1డిగ్రీలు నమోదవుతాయని తెలిపింది.

# సంపాదకీయం

## కాల్పుల విరమణ : నిన్నటి కథల నిజానిజాలు

భారత్-పాకిస్తాన్ మధ్య పరాకాష్టకు చేరిన సాయుధ ఘర్షణపై అమెరికా మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ప్రకటన వెలువడింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మొదట ఈ విషయం ప్రకటించగా విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ ధృవపర్చారు. ఇరు దేశాల సైనిక ఆపరేషన్ల విభాగం అధిపతులు మాట్లాడుకుని సంపూర్ణంగా, తక్షణమే దీన్ని అమలు చేయాలని నిర్ణయించుకున్నట్టు ప్రకటన వెలువడింది. అమెరికా హర్షించింది. అయితే తమ షరతుల మేరకే కాల్పుల విరమణ జరుగుతున్నట్టు భారత ప్రధాని మోడీ చెప్పారని ఆయనను కలిసిన ప్రతినిధులు వెల్లడించారు. ఇది ఏ మేరకు పూర్తిగా అమలవుతుందన్న దానిపైనా సందేహాలు కొనసాగుతున్నా ఒక కీలక ఘట్టం ముగిసినట్టుగా చెబుతున్నారు. మూడో దేశం ముచ్చటే లేదని మాట్లాడిన ఇండియా ఎందుకు అంగీకరించిందన్న దానిపైనా అనేక కథనాలు వస్తున్నాయి. ఏమైనా పహల్గాంలో టెర్రరిస్టుల ఘాతుక హత్యాకాండకు ప్రతిస్పందనగా పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేసిన దాడులు, దానికి ప్రతీకారంగా మళ్లీ పాక్ మన సరిహద్దుల్లో సాగించిన కాల్పుల్లో మరణాలు తీవ్ర పరిస్థితికి దారితీశాయి. ఈ నేపథ్యంలో గత కొద్ది రోజుల సంఘపరివార్ అనుకూల శక్తులు, అంతర్జాతీయ సామ్రాజ్యవాద సమాచార మీడియా, సంచలనాల కథకులు వారి వారి పద్ధతుల్లో నడిపించిన ప్రచారాల తీరు అర్థమవుతుంది. సమయం సందర్భాలతో నిమిత్తం లేకుండా ఇలా జరగాలని, ఇలా జరగలేదని నిర్దేశించే యాంత్రికత, వివిధ శక్తుల పాత్ర, అంతర్జాతీయ ప్రభావం, ఆయుధ సంపత్తి గురించి కూడా అనేక అర్ధసత్యాలు, అవాస్తవాలు తెలుస్తాయి.

1. జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదుల కుట్ర చాలా తీవ్రమైంది, అమానుషత్వం నిండింది. జమ్ము కాశ్మీర్‌లో ప్రజాస్వామ్య వాతావరణం నెలకొనకుండా, సామాన్య ప్రజా జీవితం పునరుద్ధరణ జరగకుండా అడ్డుకోవడం పాక్ ప్రేరిత శక్తుల మొదటి పథకం. దేశ ప్రజల మధ్య మతాలవారీగా చిచ్చు పెట్టడం ఎందుకు? గతంలోనూ ఉరి, బాల్కోట్ సైనిక కేంద్రాలపై ఉగ్రవాద దాడులు, దానికి ప్రతి చర్యలు జరక్కపోలేదు. కానీ ఇక్కడ పనిగట్టుకుని పథకం ప్రకారం నిరాయుధులైన నిస్సహాయ యాత్రికులను దుర్మార్గంగా కాల్చి చంపారు. దేశంపై జరిగిన ఈ దాడిని ఒక మతంపై దాడిగా పక్కదోవ పట్టించేందుకు వారు పాచిక వేశారు. ఈ టెర్రరిస్ట్ శక్తులకూ, వాని వెనకనున్న పాకిస్తాన్ సైనిక కూటమికి పాఠం చెప్పడం తప్పనిసరి. 1980లో ఆఫ్ఘనిస్తాన్‌లో ప్రగతిశీల ప్రభుత్వాన్ని కూలదోసేందుకు కుట్రలు మొదలైనప్పటి నుంచి పాకిస్తాన్ రకరకాల ఇస్లామిక్ తీవ్రవాద శక్తులకు శిక్షణా కేంద్రంగా మారిపోయింది. ఎక్కడో ఒకచోట ఈ కుట్రలకు ప్రతి చర్య తప్పనిసరి. వారి పాత్ర నిర్ధారించే సాక్ష్యాధారాలు సేకరించటం అవసరమే అవుతుంది. అంతర్జాతీయ వేదికలపై ఈ అంశాన్ని నిరూపించాలంటే సాక్ష్యాలు కావాల్సిందే.

### ప్రతిపక్షాల స్పష్టత

2. పహల్గాం ఘాతుకం తర్వాత దేశంలోనే అన్ని రాజకీయ పార్టీలు టెర్రరిస్టు శక్తులపై తగు చర్య తీసుకోవడానికి ప్రభుత్వానికి మద్దతు ప్రకటించాయి. ఆ చర్య ఏ రూపంలో ఉండాలన్నది అధికారంలో ఉన్న వారు నిర్ణయిస్తారు తప్ప మిగిలిన వారికి అవకాశం ఉండదు. సామాన్య పౌరులకు హాని జరగకుండా చూడాలని కేంద్రానికి స్పష్టం చేశాయి. ఇప్పటివరకు తాము ఉగ్రవాద స్థావరాలపై దాడి చేశామని మాత్రమే మోడీ ప్రభుత్వం చెబుతున్నది. ఆపరేషన్ సిందూర పేరుతో 9 టెర్రరిస్టు స్థావరాలపై దాడి చేసి వచ్చాక కాశ్మీర్ సరిహద్దుల్లో కాల్పుల వర్షం కురిపించిన పాక్ సైన్యం అనేకమంది ప్రాణాలు బలిగొన్నందుకే మళ్లీ దాడి అవసరమైందని చెబుతున్నది. డ్రోన్ యుద్ధాలు, సరిహద్దు కాల్పులు వీటి చుట్టూనే ఘర్షణలు సాగుతున్నాయి.

3. గతంలో ఏకపక్షంగా సర్జికల్ స్ట్రైక్స్ జరిపి గొప్పగా ప్రచారం చేసుకున్న తీరుకూ ఇప్పుడు మెజారిటీ కోల్పోయిన ఒక ప్రభుత్వం అన్ని పార్టీలకు ఏదో ఒక రీతిలో సమాచారం ఇచ్చి అడుగులు వేయవలసిన పరిస్థితికీ తేడా కళ్ళ ముందు కనిపిస్తుంది. గతంలోని విమర్శల కారణంగానే కేంద్రం ఎంపిక చేసి మరీ సోఫియా ఖురేషిని, అడ్మిరల్ వ్యోమికను కూర్చోబెట్టవలసి వచ్చింది. ఇది పైపై ఎత్తుగడ అనే అభిప్రాయం తప్పు కాకపోయినా మార్పు మాత్రం గమనించవలసిందే. మృతుడైన నౌకాదళ అధికారి భార్య హిమాన్షి నర్వాల్ మతపరమైన ద్వేషాలు వద్దని చెప్పడం, ఆమెపై ట్రోలింగ్ జరిగిందంటే దేశ ప్రజలలో లౌకికవాద, మత సామరస్య ప్రభావాలు గట్టిగానే పని చేస్తున్నాయని స్పష్టమవుతుంది. మతపరమైన శక్తులను ఖండించటం, ఎదుర్కోవటం ఎంత అవసరమో అకారణ మారణకాండతో కల్లోలం సృష్టించే టెర్రరిస్టు శక్తులను అడ్డుకోవటం కూడా అంత్తే ముఖ్యమని గ్రహించటం అవసరం.

### సైన్యంతోనే సమాధానమా?

4. టెర్రరిజాన్ని ఒక దెబ్బతో అణచివేయాలంటే సైన్యానికి సర్వాధికారాలు దఖలు పరచాలనే ధోరణి కూడా సరైనది కాదు. సైనిక దళాలు పౌర ప్రభుత్వానికి లోబడి ఉండటం భారతదేశంలో రాజ్యాంగ వరవడి. ఇందుకు భిన్నంగా పాకిస్తాన్‌లో సైనిక కూటమి చెప్పు చేతల్లో నామకార్థపు ప్రభుత్వం నడుస్తుంటుంది. ఈ ఇద్దరినీ ఇస్లామిక్ చాందస శక్తులు ఆడిస్తుంటాయి. ఈ మొత్తం వ్యవస్థ సామ్రాజ్యవాద కూటమి చెప్పుచేతల్లో ఉంటుంది. ఇదంతా విష వలయం. గత ప్రభుత్వాలు మెత్తగా ఉంటే మోడీ మాత్రం చాలా శక్తివంతంగా పాకిస్తాన్‌ను తిప్పి కొడుతున్నారని వందిమాగధులు కీర్తిస్తుంటారు. మరోవైపున సైనిక దళాలతో సమీక్షిస్తూ ఎప్పుడు ఎక్కడ ఎలా ఏ చర్య తీసుకోవాలో వాటికే సర్వాధికారాలు ఇచ్చినట్టు అధికార సమాచారం విడుదలవుతుంది. కానీ అంతిమంగా ప్రభుత్వ నిర్ణయాలు, నిర్దేశాల ప్రకారమే సైన్యం వ్యవహరించాల్సి ఉంటుంది. పాకిస్తాన్ తరహాలో భారతదేశంలో సైన్యం పౌర ప్రభుత్వం సమతుల్యత దెబ్బ తినడానికి ఆస్కారం ఇవ్వకూడదు.

5. ఇక తీవ్రవాదానికి, దాన్ని పెంచి పోషించే పాకిస్తాన్‌కు సమాధానం చెప్పాలంటే ఇజ్రాయిల్ తరహాలో నిర్దాక్షిణ్యంగా దాడి చేయాలని కొంతమంది చెబుతుంటారు. మరీ దారుణంగా గాజాపై ఇజ్రాయిల్ మరణాంతక దురాక్రమణను నమూనాగా తీసుకోవాలనే అవగాహనా రాహిత్యం చూస్తున్నాం. ఇలా వాదించే వారిలో కొందరు విద్యార్థులు కూడా వున్నారు. ప్రజాస్వామ్యం, శాంతి, సహకారం వంటి కనీస విలువలు తెలిసిన వారెవరూ ఇలా మాట్లాడరు. ఇజ్రాయిల్‌తో ఇండియా 40 ఏళ్లకు పైగా ప్రత్యక్ష సంబంధాలు పెట్టుకోకపోవడానికి కారణం పాలస్తీనా ప్రజలపై, అరబిక్ భూభాగాలపై దాని దురాక్రమణ, యుద్ధాలు దురంతాలే.

## ఆపరేషన్ సిందూర్‌పై రాజ్‌నాథ్ ప్రశంసలు



**హైదరాబాద్ 11 11 మే-ప్రజా స్వేచ్ఛ**
ఆపరేషన్ సిందూర్‌పై రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసల జల్లు కురిపించారు. ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాదని, ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు ఉన్న రాజకీయ, సామాజిక, వ్యూహాత్మక సంకల్పానికి నిదర్శనమన్నారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో సహా పెకిలించి వేయడంలో భారత దేశానికి ఉన్న దృఢ సంకల్పానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనమన్నారు. పహల్గాం ఉగ్రదాడి కి ధీటైన సమాధానం ఇచ్చిందని చెప్పారు. లక్నోలో వర్చువల్ విధానంలో బ్రహ్మోస్ క్షిపణి తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పాకిస్థాన్ తో ఉద్రిక్తతల వేళ భారతసైన్యం ధైర్య సాహసాలతోపాటు సంయమనాన్ని ప్రదర్శించిందని, పాకిస్థాన్‌లోని అనేక సైనిక స్థావరాలపై దాడి చేసి ఉగ్రవాదులను మట్టుబెట్టిందని గుర్తు చేశారు.

## హైదరాబాద్ మెట్రోకు ‘హార్వర్డ్’ గుర్తింపు

### ఎండీ ఎన్వీఎస్ రెడ్డి హర్షం



**హైదరాబాద్ 11 మే-ప్రజా స్వేచ్ఛ**
హైదరాబాద్ మెట్రో రైల్(హెచ్ఎంఆర్) ప్రాజెక్టుకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. ప్రపంచంలోని ప్రముఖ విద్యాసంస్థ హార్వర్డ్ యూనివర్సిటీ ఈ ప్రాజెక్టును కేస్ స్టడీగా తీసుకొని, ‘హైదరాబాద్ మెట్రో– ఆలోచన నుంచి అమలు వరకు.. పబ్లిక్ ప్రయివేట్ పార్టనర్‌షిప్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద మెట్రో రైల్ ప్రాజెక్ట్’ అనే శీర్షికతో హార్వర్డ్ బిజినెస్ రివ్యూ జర్నల్‌లో పరిశోధనా పత్రం ప్రచురించింది. హార్వర్డ్ రిపోర్ట్ ప్రకారం, హెచ్ఎంఆర్ ప్రపంచంలోనే అతిపెద్ద పీపీపీ మెట్రో ప్రాజెక్ట్‌గా గుర్తింపు పొందింది. 2006లో ఎన్వీఎస్ రెడ్డి హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ఈ ఐడియా తెచ్చారు. ఈ ప్రాజెక్ట్ అనేక సవాళ్లను ఎదుర్కొంది, భూసేకరణ సమస్యలు, మేటాస్ కంపెనీ ఫెయిల్ అవ్వడం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో రాజకీయ ఒడిదుడుకులు, ప్రజల నుంచి ప్రొటెస్ట్‌లు, ఆర్థిక ఇబ్బందులు.. అయినప్పటికీ, ఎన్వీఎస్ రెడ్డి స్ట్రాటజిక్ లీడర్‌షిప్, బోల్డ్ డెసిషన్స్, సమర్థవంతమైన ప్లానింగ్‌తో 2017లో మొదటి ఫేజ్ విజయవంతంగా పూర్తయింది. 64కి.మీ. పొడవుతో 57 స్టేషన్లు మూడు కారిడార్‌లలో నిర్మించారు. దీని వల్ల హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీ బాగా తగ్గింది, కాలుష్యం కంట్రోల్ కావడంతో పాటు ప్రజలకు సురక్షితమైన రవాణా లభించింది. స్టేషన్ల చుట్టూ కమర్షియల్ డెవలప్‌మెంట్‌తో ఆర్థిక వృద్ధి కూడా సాధ్యమైంది. హార్వర్డ్ రిపోర్ట్‌లో మొదటి ఫేజ్ నుంచి నేర్చుకున్న పాఠాలతో రెండవ దశ సైతం విజయవంతం అవుతుందని చెప్పారు. ఇంతకు ముందు ఐఎస్‌బీ, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలు కూడా హైదరాబాద్ మెట్రో రైల్ సక్సెస్ స్టోరీని పరిశోధనా పత్రాలుగా పబ్లిష్ చేశాయి. ఇప్పుడు హార్వర్డ్ గుర్తింపుతో హెచ్ఎంఆర్ గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో ఆదర్శంగా నిలిచిందని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## బాధ పడకండి.. నేను బాధ్యత తీసుకుంటా

### – మహేష్‌ను ఇండియాకు రప్పించి అన్ని విధాలా ఆదుకుంటాం : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్



**తంగళ్ళపల్లి11 మే-ప్రజా స్వేచ్ఛ**
‘బాధపడకండి.. బాధ్యత నేను తీసుకుని మహేష్‌ను ఇండియాకు తీసుకొచ్చి అన్ని విధాలా ఆదుకుంటానని’ గల్ఫ్ బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ భరోసా ఇచ్చారు. సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మంద మహేష్ జీవనోపాధి కోసం గల్ఫ్‌లోని సౌదీ అరేబియా వెళ్లాడు. అక్కడ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఆయన కుటుంబాన్ని కేటీఆర్ ఆదివారం పరామర్శించారు. సౌదీ అరేబియాలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహేష్‌తో వీడియో కాల్‌లో కేటీఆర్ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అండగా ఉంటానని మహేష్‌కు ధైర్యం చెప్పి, మనోళ్లను పంపించి అండగా ఉండే విధంగా అన్ని రకాలుగా చూస్తానని కుటుంబానికి భరోసానిచ్చారు. సొంత ఖర్చులతో ఇండియాకు రప్పిస్తానని తెలిపారు.

## హసీనా పార్టీకి షాక్

### – అవామీ లీగ్‌ను నిషేధించిన బంగ్లా ప్రభుత్వం



**ఢాకా 11 మే-ప్రజా స్వేచ్ఛ**
బంగ్లాదేశ్ మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనాకు షాక్ తగిలింది. ఆమె పార్టీ అవామీ లీగ్‌ను బంగ్లాదేశ్‌లో నిషేధించినట్టు ఒక నివేదిక పేర్కొన్నది. బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నదని వివరించింది. ఉగ్రవాద నిరోధక చట్టాన్ని ఉపయోగించి అక్కడి ప్రభుత్వం ఈ నిషేధాన్ని అమలు చేసింది. ముహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వం నుంచి వస్తున్న నివేదికలు త్వరలో అధికారిక ఉత్తర్వు జారీ చేయబడుతుందని చెబుతున్నారు. బంగ్లాదేశ్‌లోని అంతర్జాతీయ క్రిమినల్ ట్రిబ్యునల్ (ఐసీటీ)లో విచారణ పూర్తయ్యే వరకు అవామీ లీగ్‌పై నిషేధం కొనసాగుతుంది. దేశ భద్రత, సార్వభౌమత్వాన్ని కాపాడే లక్ష్యంతో అవామీ లీగ్‌ను నిషేధించినట్టు నివేదికలు పేర్కొన్నాయి. జులై 2024లో జరిగిన నిరసనలో ఫిర్యాదుదారులు, సాక్షులు, పాల్గొన్నవారి భద్రతను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు తాత్కాలిక ప్రభుత్వం పేర్కొన్నది.

## బ్రహ్మోస్ శక్తి గురించి పాకిస్థాన్‌ను అడగండి


### – యూపీ సీఎం యోగి



**ఉత్తరప్రదేశ్ 11 మే-ప్రజా స్వేచ్ఛ**
పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్ పై చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో భారత్ బ్రహ్మోస్ క్షిపణులను ఉపయోగించిందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. ఆ సమయంలోనే ఈ క్షిపణులకున్న శక్తి గురించి ప్రపంచ దేశాలకు తెలిసిందన్నారు. దీని ప్రభావం గురించి తెలియని వారెవరైనా ఉంటే.. పాకిస్థాన్‌ను అడిగి తెలుసుకోవాలని సూచించారు. భారత్ పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ యూపీ లోని లక్నో సిటీలో బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూజ్ క్షిపణి ఉత్పత్తి యూనిట్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. లక్నోలోని ‘ఉత్తరప్రదేశ్ డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్’లో నిర్మించిన ఈ కేంద్రాన్ని రాజ్‌నాథ్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పాల్గొని మాట్లాడారు ఈ ప్రాజెక్ట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 200 ఎకరాల భూమిని కేటాయించిందని సీఎం యోగి తెలిపారు. రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ యూనిట్‌లో ఏటా 80 నుంచి 100 క్షిపణులను తయారు చేయనున్నట్లు వెల్లడించారు. బ్రహ్మోస్ క్షిపణులు 290 నుంచి 400 కి.మీ పరిధిని, మాక్ 2.8 రెట్ల గరిష్ట వేగాన్ని కలిగి ఉంటాయని తెలిపారు. ఇక ఇదే కార్యక్రమంలో ఉగ్రవాదం గురించి కూడా సీఎం యోగి మాట్లాడారు. ‘ఉగ్రవాదం కుక్కతోక లాంటిది. అది ఎప్పుడూ వంకరగానే ఉంటుంది. దాన్ని సరిచేయాలంటే వారి సొంత భాషలోనే బదులివ్వాలి’ అని వ్యాఖ్యానించారు.

## సూట్‌కేసులో యువతి మృతదేహం మిస్టరీ ఛేదింపు

### నిందితులను అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**ముంబై.11 11 మే-ప్రజా స్వేచ్ఛ** ముంబై, కర్జత్ రైలు పట్టాల పకన ఓ సూట్‌కేస్‌లో యువతి మృతదేహం లభ్యం కాగా, పోలీసులు ఈ మిస్టరీని 25రోజుల్లోనే ఛేదించారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఏపీకి చెందిన వీ విజయకుమార్ వెంకటేశ్, టీ యశస్విని రాజా, ధనలక్ష్మి కొన్ని నెలల క్రితం బతుకుదెరువు కోసం ముంబైకి వచ్చి పొవైలో నివసించేవారు. ఈక్రమంలో ఏప్రిల్ 16న ముంబై నుంచి పుణె వెళ్లే రైల్వేలైన్‌లోని కర్జాత్ సమీపంలో గులాబీరంగు సూట్‌కేసులో ఓ యువతి మృతదేహం లభించగా, దర్యాప్తు చేపట్టిన పోలీసులు మృతురాలు ఏపీ రాయపాడుకు చెందిన ధనలక్ష్మిగా గుర్తించారు. అనంతరం సీసీఫుటేజీల ఆధారంగా వీ విజయ్‌కుమార్, టీ యశస్వినిని అదుపులోకి తీసుకుని విచారించగా, వారు నేరాన్ని అంగీకరించారు. అయితే వీరు ధనలక్ష్మిని ఎందుకు హత్య చేయాల్సి వచ్చిందో దర్యాప్తు తెలియాల్సి ఉంది. హత్య కేసును ఛేదించిన పోలీసులను జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అభినందించడంతోపాటు, 20వేల నగదు రివార్డు అందజేశారు.

# ఎప్‌సెట్ టాపర్లు అబ్బాయిలే



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



- ఇంజినీరింగ్ టాప్ టెన్‌లోనూ వారే
- ఏపీకి చెందిన పల్లా భరత్ చంద్ర టాపర్
- అగ్రికల్చర్, ఫార్మసీ టాప్‌టెన్‌లో ఒక్కరే అమ్మాయి
- మేడ్చల్‌కు చెందిన సాకేత్‌రెడ్డి ప్రథమం
- ఇంజినీరింగ్‌లో 73.26 శాతం, అగ్రికల్చర్‌లో 87.82 శాతం అర్హత
- ఫలితాలు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ప్రజా స్వేచ్ఛ -హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఎప్‌సెట్ (ఎంసెట్) రాతపరీక్షల ఫలితాలను ఆదివారం ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో విడుదల చేశారు. ఈ ఫలితాల్లో అబ్బాయిలే టాప్ ర్యాంకులను సాధించారు. టాప్ టెన్ ర్యాంకుల్లో ఇంజినీరింగ్ విభాగంలో పది మంది అబ్బాయిలే ఉండడం గమనార్హం. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో తొమ్మిది మంది అబ్బాయిలుంటే, ఒక్కరే అమ్మాయి ఉన్నారు. ఇంజినీరింగ్ విభాగం టాప్ టెన్ ర్యాంకర్లలో ముగ్గురు ఏపీ విద్యార్థులున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో టాప్ పది ర్యాంకుల్లో అందరూ తెలంగాణ విద్యార్థులే ఉండడం గమనార్హం. ఇంజినీరింగ్ విభాగంలో 150.058429 మార్కులతో ఏపీలోని మన్యం జిల్లా పార్వతీపురానికి చెందిన పల్లా భరత్ చంద్ర మొదటి ర్యాంకు సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో 141.688297 మార్కులతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన సాకేత్‌రెడ్డి పెద్దక్కగారి ప్రథమ ర్యాంకును పొందారు. ఇంజినీరింగ్ విభాగానికి 2,20,326 మంది దరఖాస్తు చేస్తే, 2,07,190 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. వారిలో 1,51,779 (73.26 శాతం) మంది అర్హత సాధించారు. ఇందులో 94,109 మంది అమ్మాయిలు దరఖాస్తు చేయగా, 88,139 మంది పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 65,120 (73.88 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. 1,26,217 మంది అబ్బాయిలు దరఖాస్తు చేస్తే, 1,19,051 మంది పరీక్ష రాశారు. వారిలో 86,659 (72.79 శాతం) మంది అర్హత సాధించారు. ఇంజినీరింగ్ విభాగంలో అబ్బాయిల కంటే అమ్మాయిలు 1.09 శాతం మంది అధికంగా ఉత్తీర్ణులయ్యారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగానికి సంబంధించి 86,762 మంది దరఖాస్తు చేయగా, 81,198 మంది పరీక్ష రాశారు. వారిలో 71,309 (87.82 శాతం) మంది అర్హత పొందారు. ఇందులో 65,469 మంది అమ్మాయిలు దరఖాస్తు చేస్తే, 61,331 మంది పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 54,166 (88.32 శాతం) మంది అర్హత సాధించారు. 21,293 మంది అబ్బాయిలు దరఖాస్తు చేయగా, 19,867 మంది పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 17,143 (86.29 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులోనూ అబ్బాయిల కంటే అమ్మాయిలు 2.03 శాతం మంది అధికంగా అర్హత పొందారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మెన్ ఇటిక్యాల పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, జేఎన్టీయూ హైదరాబాద్ వీసీ టి కిషన్ కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ కె వెంకటేశ్వరరావు, ఎప్‌సెట్ కన్వీనర్ బి డీన్‌కుమార్, కోకన్వీనర్ విజరుకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏపీ విద్యార్థులు ప్రవేశాలకు అర్హులు కాదు : బాలకిష్టారెడ్డి

ఏపీ విద్యార్థులు తెలంగాణలో ప్రవేశాలకు అర్హులు కాదని ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి స్పష్టం చేశారు. ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం రాతపరీక్షలో ఏపీ విద్యార్థులు ర్యాంకులు సాధించిన ఇక్కడ సీట్లు పొందలేరని వివరించారు. ఏపీ విద్యార్థులకు ర్యాంకు వచ్చినంత మాత్రాన ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం పదేండ్ల ఉమ్మడి రాజధాని హైదరాబాద్ ఉన్నందున గత విద్యాసంవత్సరం వరకు ఏపీ విద్యార్థులకు కూడా సీట్లు కేటాయించామని చెప్పారు. ఇప్పుడు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా లేదనీ, దీంతో ఏపీ విద్యార్థులకు తెలంగాణలో సీట్లు కేటాయిం చాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

నేడే ఈసెట్ : నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులకు నో ఎంట్రీ

రాష్ట్రంలో బీటెక్, బీఈ, బీ ఫార్మసీ, బీఎస్సీ మ్యాథమెటిక్స్ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ద్వితీయ సంవత్సరంలో లాటరల్ ఎంట్రీ ద్వారా ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్ రాతపరీక్ష సోమవారం ఆన్‌లైన్‌లో జరగనుంది. ఈ పరీక్ష నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. హైదరాబాద్ పరిధిలో 46, ఇతర జిల్లాల్లో 40 కలిపి మొత్తం 86 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఈసెట్‌కు 19,672 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. సోమవారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షను నిర్వహిస్తారు. అదేరోజు ఉదయం 7.30 గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులను అనుమతిస్తారు. ఉదయం తొమ్మిది గంటల వరకే అభ్యర్థులకు అనుమతి ఉంటుంది. ఆ తర్వాత నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోరు. బ్లాక్/బ్లూ బాల్ పాయింట్ పెన్ను, హాల్‌టికెట్, ఒరిజినల్ ఫొటో గుర్తింపు కార్డును అభ్యర్థులు తెచ్చుకోవాల్సి ఉంటుంది. క్యాలిక్యులేటర్లు, మ్యాథమెటికల్/లాగ్ టేబుల్స్, పేజర్లు, సెల్‌ఫోన్లు, డిజిటల్ వాచ్‌లు, పెద్ద కళ్లద్దాలు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు, ఇతర పేపర్లకు అనుమతి ఉండదు.

రేపు పాలిసెట్ 1,06,716 మంది దరఖాస్తు276 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

రాష్ట్రంలో పాలిటెక్నిక్, డిప్లొమా, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించే పాలిసెట్-2025 రాతపరీక్ష మంగళవారం జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణా మండలి (ఎస్‌బీటీఈటీ) కార్యదర్శి, పాలిసెట్ కన్వీనర్ పుల్లయ్య ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మంగళవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఈ పరీక్షను రాష్ట్రంలోని 276 పరీక్షా కేంద్రాల్లో నిర్వహిస్తామని తెలిపారు. పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. ఎంపీసీ నుంచి 64,295 మంది, బైపీసీ నుంచి 42,421 మంది కలిపి 1,06,716 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని వివరించారు. విద్యార్థులను గంట ముందునుంచే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని తెలిపారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని స్పష్టం చేశారు. హాల్‌టికెట్‌తో పాటు హెచ్‌బీ పెన్సిల్, ఎరేజర్, బ్లూ, బ్లాక్ బాల్ పాయింట్ పెన్ను తప్పకుండా తీసుకుని రావాలని సూచించారు. హాల్‌టికెట్ మీద ఫొటో ముద్రించని వారు పాస్‌పోర్టు సైజ్ ఫొటోతోపాటు ఆధార్ కార్డు (గుర్తింపు కార్డు) వెంట తెచ్చుకోవాలని కోరారు. పరీక్షా కేంద్రంలోకి సెల్‌ఫోన్ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబోమని పేర్కొన్నారు.

# పేదల వైద్యానికి భరోసా

సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి.



ప్రజా స్వేచ్ఛ,హీరాబాద్:

సీఎం ఆర్ ఎఫ్ పేదల వైద్యానికి భరోసా కల్పిస్తుందని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజు జహీరాబాద్ టౌన్ ఆదర్శనగర్ కాలనీ గెస్ట్ హౌస్ లో జహీరాబాద్ మండలం ఎం బస్వరాజ్ లబ్ధిదారునికి ఆయన తనయునికి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలు డబ్బులు లేక కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్సలు తీసుకోవడానికి ఉన్న ఇబ్బందులు తొలగించి వారిని ఆదుకునేందుకు సీఎంఆర్ఎఫ్ తోడ్పాటు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ ముబిన్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, యూత్ న్యాల్కల్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, రంగా అరుణ్, నాగు చౌహన్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూగుంట్ల సుశీలమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ఏసిపి సాంబరాజు .



ప్రజా స్వేచ్ఛ,కొణిజర్ల:

పోస్టల్ డిపార్ట్మెంట్ ఎస్సీ ఎస్టీ యూనియన్ రాష్ట్ర నాయకులు జోగుంట్ల శ్రీనివాసరావు మాతృ మూర్తి జూగుంట్ల సుశీలమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసినదే. ఆదివారం స్వర్గీయ జూగుంట్ల సుశీలమ్మ దశదిన కార్యక్రమం సకినివీడు గ్రామంలో వారి స్వగ్రాహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎసిపి సాంబరాజు ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఎం బాబురావు పాటు పలువురు ప్రముఖులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని సంతాపాన్ని వ్యక్తపరిచి మనోధర్యాన్ని కల్పించారు. అదేవిధంగా హైదరాబాద్ ఏసిపి విష్ణుమూర్తి, ప్రముఖుల వెంకటరత్నం చిలక బత్తిని కనకయ్య జూగుంట్ల అన్నపూర్ణ జూగుంట్ల ప్రభాకర్ రావు బంధువులు మిత్రులు స్నేహితులు తదితరులు పాల్గొని వారికి నివాళులర్పించారు.

# అందాల పోటీలతో ప్రజాధనం దుర్వినియోగం

-గొంగిడి మహేందర్ రెడ్డి



ప్రజా స్వేచ్ఛ,యాదాద్రి భువనగిరి:

జిల్లా బ్యూరో గుండాల మండలం, పెద్ద పడి శాల గ్రామానికి చెందిన గడ్డం దుర్గయ్య మాజీ సర్పంచ్ కుమారుడు గడ్డం ప్రశాంత్ వివాహానికి మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు తరువాత ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తయినప్పటికీ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు ఏమీ చేయడం లేదన్నారు. 420 వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. పెంచుతామన్న పెన్షన్లు, ఇస్తామన్న మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు ఎటుపోయాయన్నారు. రెండు లక్షల వరకు రుణమాఫీ అని చెప్పి 50% మాత్రమే పూర్తి చేశారన్నారు. కళ్యాణ లక్ష్మి కింద ఇస్తామన్న తులం బంగారం ఏమైందన్నారు. మాజీ ఎమ్మెల్యే సునీత ఆలేరు నుండి గుండాల వరకు రోడ్డు నిర్మాణం చేశారన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదన్నారు. అందాల పోటీలు ఎందుకు, దాని వల్ల ఉపయోగం ఏంటి అని అట్టి కోట్ల రూపాయలను ప్రజా, రైతు సంక్షేమానికి ఉపయోగించాలని అన్నారు. ప్రజలసొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు, ప్రజలను మోసం చేసుడు ప్రభుత్వానికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పురుగుల మచ్చగిరి, కునగల్లగణేష్, కందుకూరిచందు, కునగల్ల ప్రశాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

డబ్బికార్ మల్లేష్

ప్రజా స్వేచ్ఛ....

కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నివసిస్తూ ఈనెల 20న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో కార్మిక కర్షక రైతు కూలీ, వ్యవసాయ కూలీల, కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు కొత్త చట్టాలు తీసుకొస్తుందని దాని ద్వారా కార్మిక సంక్షేమం నిర్వీర్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు కొత్త చట్టాలతో కనీసం కార్మిక సంఘాలు పెట్టుకునే పరిస్థితి ఉండదని కార్మిక సంక్షేమం హక్కులు కాలరాస్తాయని చెప్పారు. కొత్త చట్టాలు రద్దు అయ్యేంతవరకు కార్మికుల ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.




20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, పాదూరి శశిధర్ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా నాయకులు రెమీడల పరుశు రాములు, ఐద్వా జిల్లా నాయకురాలు గోవర్ధన, యూటీఎఫ్ నాయకులు బక్క శ్రీనివాస్ చారి, టప్రా జిల్లా నాయకులు వాడపల్లి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిల్లుట్ల సైదులు, రామారావు, సైదులు, కుఎన్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు


# రైతు బిడ్డకు ఎంసెట్ లో ఉత్తమమైన ర్యాంకు....

మెదక్ జిల్లా-11 11 మే-ప్రజా స్వేచ్ఛ
విద్యారంగంలో ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలని తపిస్తుంటారు. మారు మూల గ్రామం కూడా విద్యారంగంలో పోటీపడుతుంది. మెదక్ జిల్లా హావెళి ఘనపూర్ మండలం ముత్తాయి పల్లి గ్రామంలో ఒక రైతు బిడ్డ ఉన్నత కాలేజీలో చదివిపించి ఉన్నత స్థాయిలో ఉంచాలని సదుద్దేశంతో సదివిస్తున్నాడు. రైతు కష్టం నష్టం అనకుండా పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో ఉన్నత శిఖరాలు అవలంబించాలని తమ పిల్లలని హైదరాబాదు కాలేజీలో చేర్చారు. ప్రస్తుత సమాజంలో పోటీపడుతూ శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తిచేసుకుని ఎంసెట్ ర్యాంకులో మంచి ఫలితాలు సాధించినందుకు ముత్తాయి పల్లి దోమకొండ గోపాల్ గౌడ్- సంధ్య తో పాటు గ్రామస్తులంతా విద్యార్థికి స్వీట్లు తినిపించారు.మా గ్రామానికి ఒక గుర్తింపు తీసుకువచ్చారని వారు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. దోమకొండ లక్ష్మీనారాయణ గౌడ్, భవాని ల కుమారుడు నిఖిల్ గౌడ్ రెండవ సంవత్సరం యం పి సి లో 989



మార్కులు సాధించాడు. తెలంగాణ రాష్ట్రంలో ఎంసెట్ లో 7656 ర్యాంకు సాధించాడు. మెదక్ జిల్లాలో మారుమూల గ్రామమైన ముత్తాయి పల్లి కి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంతో ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు మునిగ్యాల రవి తో పాటు రాజకీయ నాయకులు మంచి ర్యాంకు సాధించాడని సీట్లు తినిపిస్తూ సంబరాలు జరుపుకున్నారని గోపాల్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా గోపాల్ గౌడ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని రైతు కుటుంబం నుండి ఈ ర్యాంకు రావడం సంతోషిస్తున్నామని పలువురు ఫోన్ ద్వారా మాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారన్నారు. నిఖిల్ గౌడ్ మంచిర్యాలకు సాధించినందుకు గ్రామంలోని ప్రముఖ నాయకులు మేధావులు ఉపాధ్యాయులు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా మొట్టమొదటి జెడ్పి చైర్మన్ వారసులు విజయ్ రెడ్డి, నరసింహారెడ్డి శ్రీనివాసరెడ్డి, అలాగే ప్రముఖ నాయకులు జనార్దన్ రావు,రాజు రావు, మన్నే సూభాష్,ఘనాపూర్ తాజా మాజీ జడ్పిటిసి సుజాత శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ శేరి నారాయణరెడ్డి,బి సి జిల్లా అధ్యక్షులు నోముల శ్రీకాంత్,హావెళి ఘనపూర్ మండల బి సి అధ్యక్షులు దేవగోని కృష్ణ, ఫరీద్ పూర్ మాజీ సర్పంచ్ లు వినోద్,పండ్ల పెద్ద బ్రహ్మం, పండ్ల చిన్న బ్రహ్మం, తాజా మాజీ ఎంపీటీసీ రాజు, మాజీ ఉపసర్పంచ్ సారా శ్రీనివాస్, మన్నే బిక్షపతి ఫోన్ ద్వారా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారని వారు అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన దైదరవేందర్



నకిరేకల్ 11 మే-ప్రజా స్వేచ్ఛ
ఈరోజు శాలిగౌరారం మండలం అనిమద్దే గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కారుపాటి అంబేద్కర్ గారి వివాహ మహోత్సవంలో కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వారిని ఆశీర్వదించారు అదేవిధంగా ఎన్ ఎం డి ఎస్ చైర్మన్ మొల్ల వెంకట్ రెడ్డి గారు శాలిగౌరారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందాల సంబరం రెడ్డి మరియు నల్గొండ జిల్లా ఎమ్మార్పీఎస్ కోఆర్డినేటర్ చల్ల జీవన్ రెడ్డి మరియు ఈ కార్యక్రమంలో చింత జనార్దన్ వేముల గోపీనాథ్ బోడ అరుణ్ రమేష్ మధు అనిల్ సురేష్ అశోక్ గిరి మహేష్ సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు


## చందానగర్ లో రైమాండ్ మల్టీ బ్రాండ్ షో రూమ్ ను ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆర్కెపూడి గాంధీ



11 మే-ప్రజా స్వేచ్ఛ శేరి లింగంపల్లి
చందానగర్ డివిజన్ పరిధిలోని చందానగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రైమండ్ మల్టీ బ్రాండ్ షో రూమ్ ను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి గార్ల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ కార్యక్రమంలో మల్లేష్ గుప్తా, సత్యం గుప్తా, రాజశేఖర్ రెడ్డి, నరేందర్ బల్లా, శ్రీనివాస్, సంపత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చెన్నకేశ్వర స్వామి ఆలయానికి ధ్వజస్తంభం బహుకరణ

- దాత గంజి వెంకట్ పాపిరెడ్డి అరుణ దంపతులు



వలిగొండ 11 మే-ప్రజా స్వేచ్ఛ
మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త గంజి వెంకట్ పాపిరెడ్డి అరుణ దంపతుల ఆధ్వర్యంలో శ్రీచెన్నకేశ్వర స్వామి ఆలయానికి ధ్వజస్తంభం బహుకరించారు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని ఆలయ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేశామని శ్రీ చెన్నకేశ్వర స్వామి ఆశీస్సులు మాకు ఎల్లప్పుడూ ఉండాలని వారు కోరారు అంతేకాకుండా ప్రతి సంవత్సరం గ్రామంలో శ్రీ చెన్నకేశ్వర స్వామి జాతర ఘనంగా నిర్వహిస్తారని ప్రతి సంవత్సరం శ్రీ చెన్నకేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో గంజి నకుల్ రెడ్డి నికిత శీనయ్య కొమురెల్లి మసూదన్ రెడ్డి కొమురెల్లి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నకిరేకల్ 11 మే-ప్రజా స్వేచ్ఛ
కట్టంగూరు మండలం రామచంద్ర పల్లె గ్రామానికి చెందిన మహేందర్ అమరేందర్ వాళ్ళ నాన్నగారు ఇటీవల మరణించాడు విషయాన్ని తెలుసుకున్న తన స్నేహితులు ఆ కుటుంబానికి 10000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో మే రెడ్డి ప్రవీణ్ రెడ్డి కొమిరిశెట్టి జగన్ ఏసబోయిన నవీన్ కుంభం పవన్ ఘర్షకోటి నాగరాజు ఉపేందర్ నర్సింగ్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# వేసవి క్రీడ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- క్రీడాకారులకు బిస్కెట్లు పంపిణీ చేసిన కూనపురి కవిత



వలిగొండ 11 మే-ప్రజా స్వేచ్ఛ
మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఈనెల 1 నుండి ప్రారంభించారు ఈనెల 30 వరకు కొనసాగుతుంది ఈ శిక్షణ శిబిరాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని హైస్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ వారు కోరారు అంతేకాకుండా హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిరోజు క్రీడాకారులకు పండ్లు బిస్కెట్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు అదే విధంగా ఆదివారం తెలంగాణ ఉద్యమకారుడు బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాడిన కునపురి రాములు 11వ వర్ధంతి సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ కునపురి కవిత ఆధ్వర్యంలో క్రీడాకారులకు బిస్కెట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులు మానసికంగా ఉల్లాసంగా ఉండడానికి ఆటలు ఎంతో దోహదపడతాయని అన్నారు మరియు మంచిగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆమె కోరారు అదేవిధంగా మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ దాతలు ఎవరైనా ముందుకు వచ్చి వేసవి శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శులు పోలేపాక బిక్షపతి నాగేల్లి వల్లి ఉపాధ్యక్షులు మైసొల్ల శ్రీకాంత్ సభ్యులు ఎడవెల్లి అనీల్ గాడిపల్లి అశోక్ హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు గంధమల్ల స్వామి రాజ్ వేసవి శిక్షణ శిబిర ఇన్చార్జ్ పోలేపాక సాయికుమార్ మత్స్యగిరి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యారులు సద్వినియోగం చేసుకోవాలి

-ఎం ఈ ఓ గవ్వ జ్యోతి



రామన్నపేట 11 మే-ప్రజా స్వేచ్ఛ
వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రామన్నపేట ఎం ఈ ఓ గవ్వ జ్యోతి ఓ ప్రకటనలో తెలిపారు.మే నెల 15 వ తేది నుండి 15 రోజుల పాటు 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఎం ఈ ఓ మాట్లాడుతూ ఈ శిబిరంలో ఇండోర్,ఔట్ డోర్ క్రీడలు అలాగే స్పోకెన్ ఇంగ్లీషు, చిత్రలేఖనం తదితర విభాగాల్లో శిక్షణ ఉంటుందని తెలిపారు.ఈ శిక్షణ శిబిరాన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామన్నపేట,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంద్రపాలనగరం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లంకి లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆయా పాఠశాలల పరిసర ప్రాంత విద్యారులు ప్రధానోపాధ్యాయులను సంప్రదించి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆర్థిక సహాయం అందజేత.

మహేశ్వరం, 11 మే-ప్రజా స్వేచ్ఛ
మహేశ్వరం మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన బూర్గుల పోచయ్య, సుజాత కూతురు వివాహం ఇటీవల జరిగింది. ఆ కుటుంబం పేద కుటుంబం కావడంతో ఆర్థిక సహాయాన్ని చేయాలని కోరగా స్పందించిన యశ్వా ఫౌండేషన్ తరపున ఫౌండేషన్ చైర్మన్ పల్నాటి నరేష్ నేత ఆ కుటుంబానికి పదివేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు సేవ చేయాలనే దృక్పథంతో యశ్వ ఫౌండేషన్ పనిచేస్తుందని ఆయన అన్నారు. పేదలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా యశ్వ ఫౌండేషన్ ముందు వరసలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## తుమ్మల సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



వలిగొండ 11 మే-ప్రజా స్వేచ్ఛ
మండల పరిధిలోని అరూరు గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి మరియు బొడ్రాయి కట్ట మైసమ్మ పండుగల సందర్భంగా ఆదివారం కీర్తిశేషులు మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య జ్ఞాపకార్థం తుమ్మల సేవాసమితి ఆధ్వర్యంలో వారి కుమారులు అన్నదాన కార్యక్రమం భక్తులకు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఇష్ట దైవమైన శ్రీ చెన్నకేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ చెన్నకేశ్వర స్వామి చాలా మహిమగల దేవుడని అన్నారు మా నాన్న జ్ఞాపకార్థం ఆలయానికి వచ్చిన భక్తులకు గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుమ్మల పద్మమ్మ తుమ్మల శ్రీనివాస్ అరుంధతి తుమ్మల శ్రీనివాస్ లక్ష్మి తుమ్మల శ్రీధర్ అపర్ణ ఏ దేవేందర్ జయశ్రీ ఏ ఉదయ్ రాజ్ అమూల్య ఏ వరుణ్ రాజ్ ఏ చరణ్ రాజ్ ఏ ప్రభాకర్ ఏ రాహుల్ ఏ తరుణ్ తుమ్మల కుటుంబ సభ్యులు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షుని వివాహానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు

టేక్మాల్ 11 మే-ప్రజా స్వేచ్ఛ
మెదక్ జిల్లా టేకుమల్ మండల ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షుడు అడివయ్య వివాహానికి హాజరై నూతన వధూవరులు ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ నాయకులు బక్క సిద్దు, రాజ్ కుమార్, మహేష్ రాథోడ్, మనోజ్, ఎరుకల శ్రీనివాస్, మీడియా మిత్రులు అశోక్ పాల్గొన్నారు.

# బిజినెస్

# బంగారం కొనే ప్లాన్ చేస్తున్నారా..? అయితే, ధరలు ఎలా ఉన్నాయంటే..

ప్రపంచ ఆర్థిక అంశాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావంతో భారతదేశంలో బంగారం ధరలు ఇటీవల గణనీయమైన హెచ్చుతగ్గులను చూపించాయి. ఈ క్రమంలోనే మే 10 ఉదయం నాటితో పోల్చితే.. దేశంలో బంగారం ధరలు తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరిగాయి. క్రితం రోజున భారీగా క్షీణించిన పసిడి ధరలు (మే 11) కాస్త ఎగిశాయి. మరోసారి తగ్గుతుందని ఆశించిన కొనుగోలుదారులకు నిరాశ ఎదురైంది. భారతదేశంలో 24 క్యారెట్ల బంగారం ధర గ్రాము రూ.9,868లు ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర గ్రాము రూ. 9,045లు పలుకుతోంది. అదేవిధంగా 18 క్యారెట్ల బంగారం ధర గ్రాము రూ. 7,401.లుగా ఉంది. మే 11 నాటికి దేశంలోని ప్రధాన నగరాల్లో 24 క్యారెట్, 22 క్యారెట్ బంగారం



ధరలు ఈ విధంగా ఉన్నాయి..

-దేశంలోని ప్రధాన నగరాల్లో ఇవాళ్టి బంగారం ధరలు ఇలా ఉన్నాయి

- ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.90,600, 24 క్యారెట్ల ధర రూ.98,830 గా ఉంది.
- ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.90,450, 24 క్యారెట్ల ధర రూ.98,680 గా ఉంది.
- చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.90,450, 24 క్యారెట్ల రేటు రూ.98,680 గా ఉంది.
- బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.90,450, 24 క్యారెట్ల ధర రూ.98,680 గా ఉంది.
- హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,450, 24 క్యారెట్ల ధర రూ.98,640 గా ఉంది.
- విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,450, 24 క్యారెట్ల ధర రూ.98,680 గా ఉంది.
- విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,450, 24 క్యారెట్ల ధర రూ.98,680 గా ఉంది.

**వెండి ధరలు..**

ఇక ఇవాళ్టి వెండి ధరల విషయానికి వస్తే..వెండి ధర గ్రాము 111లు ఉండా, కిలో వెండి ధర రూ.1,11,000లుగా పలుకుతోంది.

## ఎస్బీఐ, జన ఎస్ఎఫ్‌బీలకు ఆర్బీఐ జరిమానా



**న్యూఢిల్లీ**

రెగ్యులేటరీ నిబంధనలు పాటించలేదనే కారణంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులపై రిజర్వు బ్యాంక్ కొరఢా ఝుళిపించింది. బ్యాంకుల రుణాలు, అడ్వాన్స్‌లు, అనధికార ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీల్లో ఖాతాదారుల భద్రతకు సంబంధించిన అంశాలు, కరెంట్ అకౌంట్ ఖాతాలు ఓపెన్ చేయడంలో నిబంధనల ఉల్లంఘనలు గుర్తించినట్టు రిజర్వు బ్యాంక్ వెల్లడించింది. ఇందుకు గాను ఎస్బీఐకి రూ.1.72 కోట్ల జరిమానా విధించింది. బ్యాంకిం గ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949 ప్రకారం నిబంధనలను ఉల్లంఘించినందుకు జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌కు రూ.1 కోటి జరిమానా వేసినట్టు ఆర్బీఐ తెలిపింది. ఆర్థిక క్రమశిక్షణను అమలు చేయడానికి, నిర్దేశించిన మార్గదర్శకాలకు బ్యాంకులు కట్టుబడి ఉండేలా ఈ జరిమానా విధిస్తున్నట్లు పేర్కొంది. ఈ చర్యలు బ్యాంకింగ్ రంగంలో మరింత జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి దిద్దుబాటు చర్యగా పని చేస్తాయని పేర్కొంది.

## జియో అద్భుతమైన ప్లాన్.. 180 GB డేటా, అపరిమిత కాలింగ్.. బెనిఫిట్స్ ఇవే!

తన కస్టమర్లను సంతోషపెట్టడానికి జియో 90 రోజుల చెల్లుబాటుతో ఒక ప్రణాళికను ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్‌లో మీరు పొందుతున్న ప్రయోజనాలను చూసి మీరు కూడా రీఛార్జ్ చేసుకోవాలని భావిస్తారు. 90 రోజుల చెల్లుబాటుతో వచ్చే ఈ ప్లాన్ ధర రూ. 1000 కంటే తక్కువ. అంటే రూ. 899. ఈ ప్లాన్ మూడు నెలల పాటు ఉంటుంది. ఈ ప్లాన్ తీసుకున్న తర్వాత మీరు ఎంత ప్రయోజనం పొందుతారు? ఉచిత OTT, ఉచిత డేటా ప్రయోజనాన్ని పొందవచ్చు.

**అదనపు 20GB డేటాతో ఉచిత OTT సబ్‌స్క్రిప్షన్:**

ఈ జియో ప్లాన్‌లో మీరు రోజుకు 100 ఉచిత SMS లను పొందవచ్చు. దీనిలో మీరు రోజుకు 2GB డేటాను ఉపయోగించవచ్చు. ఈ ప్లాన్ లో మొత్తం



180 GB డేటా లభిస్తుంది. రీఛార్జ్ చేసిన తర్వాత మీకు ప్లాన్‌లో 20GB అదనపు డేటా లభిస్తుంది. దీనితో మీరు మొత్తం 200 GB డేటాను ఉపయోగించుకోవచ్చు. వినోదం కోసం, ఈ ప్లాన్‌లో జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ ఉచితంగా లభిస్తుంది. దీనిలో మీరు అపరిమిత 5G డేటాను ఉపయోగించవచ్చు. మీ ఫోన్‌లో 5G కనెక్టివిటీ ప్రారంభించకపోతే మీరు సెట్టింగ్‌లకు వెళ్లడం ద్వారా దీన్ని చేయవచ్చు. ఈ జియో ప్లాన్‌తో మీ స్టోరేజ్ టెన్షన్ కూడా ముగుస్తుంది. దీనిలో మీకు 50 GB Jio AI క్లౌడ్ స్టోరేజ్ ఉచితంగా లభిస్తుంది. ఇది మీ ఫోన్ నిల్వను పెంచుతుంది. మీరు జియో క్లౌడ్ స్టోరేజ్‌లో మరిన్ని ఫోటోలు, వీడియోలు, డాక్యుమెంట్లు మొదలైన వాటిని సేవ్ చేయగలుగుతారు. మీ ప్రాంతంలో జియో నెట్‌వర్క్ సరిగ్గా పనిచేయకపోతే మీరు జియో కస్టమర్ కేర్‌కు కాల్ చేయడం ద్వారా దీన్ని ప్రయత్నించవచ్చు. ఇది కాకుండా మీరు మీ ఫోన్ సెట్టింగ్‌లకు వెళ్లడం ద్వారా నెట్‌వర్క్‌ను సెట్ చేయవచ్చు.

## మే 16 నుంచి ఐపీఎల్ మ్యాచ్‌లు.. ఫైనల్ వేదిక మార్పు..!

క్రికెట్ అభిమానులకు గుడ్‌న్యూస్. ఐపీఎల్ 18వ సీజన్ త్వరలోనే తిరిగి ప్రారంభం కానుంది. భారత్, పాకిస్థాన్‌లు కాల్పుల విరమణ కు అంగీకరించడంతో తదుపరి మ్యాచ్‌ల నిర్వహణకు బీసీసీఐ సిద్ధమవుతోంది. మే 16వ తేదీ నుంచి లీగ్‌ను పునరుద్ధరించాలని బీసీసీఐ భావిస్తోంది. అందుకోసం త్వరలోనే కొత్త షెడ్యూల్ ప్రకటించనుంది. ఫైనల్ ఫైట్ మే 30న లేదంటే జూన్ 1 న జరగునందని సమాచారం. అయితే.. ముందుగా నిర్ణయించినట్టు ఫైనల్ మాత్రం ఈడెన్ గార్డెన్స్‌లో జరగదనే వార్తలు వినిపిస్తున్నాయి.సరిహద్దుల్లో ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్‌ను వారం రోజులు వాయిదా వేస్తున్నట్టే మే 9న బీసీసీఐ ప్రకటించింది. పరిస్థితులు ఇలానే కొనసాగితే లీగ్‌ను మొత్తానికే రద్దు చేయడం లేదా దక్షిణాది రాష్ట్రాల్లో నిర్వహించాలని భారత బోర్డు భావించింది. అయితే.. మే 10న ఇరుదేశాలు కాల్పుల విరమణకు



అంగీకరించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. దాంతో, మే 16, 17 నుంచి లీగ్‌ను జరిపేందుకు బీసీసీఐ సన్నాహకాలు చేస్తోంది. ఇదే విషయమై ఐపీఎల్ ఫ్రాంచైజీలకు సమాచారాన్ని ఇచ్చింది బీసీసీఐ.'కాల్పుల విరమణ వార్త తెలియగానే ఐపీఎల్ చైర్మన్, బీసీసీఐ అధికారులు సమావేశం అయ్యారు. వాయిదా పడిన ఐపీఎల్ పునరుద్ధరణపై ఆదివారం సుదీర్ఘంగా చర్చించారు. ఫ్రాంచైజీలతో పాటు, బ్రాండ్‌కాస్టింగ్ సంస్థలతో మాట్లాడి కొత్త షెడ్యూల్‌ను ప్రకటిస్తాం. అందరూ కోరుకుంటున్నట్టే లీగ్‌ను త్వరితగతిన పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నాం' అని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వెల్లడించాడు.

**హైదరాబాద్‌లో క్వాలిఫయర్ 1**

ఐపీఎల్ కొత్త షెడ్యూల్ వస్తే.. లక్నోలోని ఏక్నా స్టేడియం వేదికగా లక్నో సూపర్ జెయింట్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో క్రికెట్ పండుగ మళ్లీ అభిమానులను అలరించనుంది. హైదరాబాద్‌లో క్వాలిఫయర్ 1, కోల్‌కతాలో క్వాలిఫయర్ 2 జరిగే అవకాశముంది. మే 30 లేదా జూన్ 1 నిర్వహించే ఫైనల్‌తో విజేత ఎవరో తేలిపోనుంది. నాలుగు ప్లే ఆఫ్స్ బెర్తులకు 7 జట్లు పోటీపడుతున్న విషయం తెలిసిందే.

# స్పోర్ట్స్

## శ్రీలంక ఆలౌట్.. ముక్కోణపు సిరీస్ టీమిండియా కైవసం

వన్డే వరల్డ్ కప్ ముందు భారత మహిళల జట్టు అద్భుత విజయం సాధించింది. ముక్కోణపు సిరీస్ ఫైనల్లో శ్రీలంక ను చిత్తుగా ఓడించింది. ఆదివారం జరిగిన టైటిల్ పోరులో స్మృతి మంధాన (116) సూపర్ సెంచరీతో భారీ స్కోర్ చేసిన టీమిండియా..



అనంతరం ప్రత్యర్థిని 245 పరుగులకే ఆలౌట్ చేసింది. దాంతో, 97 పరుగులతో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన జయభేరి మోగించింది. తద్వారా నిరుడు ఆసియా కప్ ఫైనల్లో ఎదురైన ఓటమికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది.ముక్కోణపు సిరీస్‌లో లీగ్ దశ నుంచి అదరగొట్టిన టీమిండియా ఫైనల్లో పంజా విసిరింది. బలమైన శ్రీలంకను చిత్తు చిత్తుగా ఓడించి ఆసియా కప్ ఓటమికి బదులు తీర్చుకుంది. ప్రేమదాస స్టేడియంలో ఓపెనర్ స్మృతి మంధాన(116) రికార్డు సెంచరీతో విరుచుకు పడగా.. బౌలర్లు లంక బ్యాటర్లకు దడ పుట్టించారు. అమన్‌జీత్ కౌర్ (3-54) నిప్పులు చెరగగా.. మిడిల్ ఓవర్లలో స్నేహ్ రానా(4-38) వికెట్ల వేట కొనసాగించింది. దాంతో, ఆతిథ్య లం 245 పరుగులకే ఆలౌటయ్యింది. విధ్వంసక సెంచరీతో జట్టు విజయంలో భాగమైన మంధాన 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికైంది. ఈ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన స్నేహ్ రానా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డును స్వీకరించింది.


లీగ్ దశలో శ్రీలంకను ఓడించి.. ఆ తర్వాతి పోరులో ఓడిన భారత్ ఫైనల్లో ఛాంపియన్ ఆటతో రెచ్చిపోయింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఓపెనర్లు ప్రతీకా రావల్(30), స్మృతి మంధాన(116 101 బంతుల్లో 15 ఫోర్లు, 2 సిక్సర్లు) శుభారంభం ఇచ్చారు. ఆ తర్వాత హర్లీన్ డయోల్(47), జెమీమా రోడ్రిగ్స్(44) కెప్టెన్ హర్మన్‌ప్రీత్(41)లు లంక బౌలర్లను ఉతికేశారు. మిడిలార్డర్ మెరుపులతో ప్రత్యర్థికి 343 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది భారత్. ఛేదనలో అమన్‌జోత్ కౌర్ చెలరేగడంతో శ్రీలంక టాపార్డర్ విఫలమైంది.

**మలుపు తిప్పిన రానా**

లంక ఓపెనర్ హాసినీ పెరీరా(0)ను డకౌట్ చేసిన అమన్‌జోత్.. ఆ తర్వాత డేంజరస్ విష్మి గుణరత్నేను బౌల్డ్ చేసింది. ఓపెనర్ల వైఫల్యంతో కష్టాల్లో పడిన జట్టును కెప్టెన్ చమరి ఆటపట్టు(51), నీలాక్షి డిసిల్వా(48) ఆదుకున్నారు. వీళ్లిదరూ 50 ప్లస్ భాగస్వామ్యంతో భారత బౌలర్లను విసిగించారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని స్నేహ్ రానా విడదీసింది.

## టెస్టు క్రికెట్‌కు కోహ్లీ కావాలి.. అతడితోనే ఆటకు అందం..!


టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికేందుకు సిద్ధమైన విరాట్ కోహ్లీ ని బీసీసీఐ సహా పలువురు మాజీ క్రికెటర్లు వారిస్తున్నారు. తన దూకుడుతో సుదీర్ఘ ఫార్మాట్‌కు వన్నె తెచ్చిన విరాట్ మరికొన్ని రోజులు ఆడాలని ఆశిస్తున్నారు. వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా సైతం ఇదే అభిప్రాయం వెలిబుచ్చాడు. టెస్టు క్రికెట్ సజీవంగా.. సమున్నతంగా ఉండాలంటే కోహ్లీ లాంటి ఆటగాడు ఉండాలని లారా అన్నాడు. టెస్టులకు కోహ్లీ అవసరం ఉంది. అతడు ఇకపై మరింత దూకుడుగా ఆడుతాడు. సగటు 60 దాటుతుందని కరీబియన్ లెజెండ్ వెల్లడించాడు.టెస్టు క్రికెట్‌కు విరాట్ కోహ్లీ అవసరం ఎంతో ఉంది. అతడు మరికొన్నాళ్లు సుదీర్ఘ ఫార్మాట్ ఆడాలి. అతడితోనే ఆటకు అందం. కోహ్లీ టెస్టులకు రిటైర్ అవ్వడని నేను అనుకుంటున్నా. ఇకపై అతడి సగటు 60కి పైనే ఉంటుంది' అని లారా తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో రాసుకొచ్చాడు. కోహ్లీకి కొన్నేళు ్లగా గమనిస్తున్నా లారా.. అతడు భావి స్టార్ అవుతాడని



ముందే చెప్పాడు. ఈ విండీస్ మాజీ క్రికెటర్ విషయానికొస్తే.. టెస్టుల్లో 400 నాటౌట్‌తో చరిత్ర సృష్టించాడు. ఫ్యాబ్ 4లో ఒకడిగా పేరొందిన కోహ్లీ.. గత కొంత కాలంగా టెస్టుల్లో మునపటిలా ఆడడం లేదు. వన్డేలు, టీ20ల్లో ఇరగదీస్తున్న ఈ రణ్ మెషీన్ టెస్టు సెంచరీల్లో తన సహచరుల కంటే చాలా వెనకబడ్డాడు. ఆస్ట్రేలియా పర్యటనలో సెంచరీతో మెరిసిన విరాట్ ఆ తర్వాత విఫలమయ్యాడు. దాంతో.. ఇంగ్లండ్ పర్యటనకు ముందే విరాట్ వీడ్కోలుకు సిద్ధమయ్యాడు. అయితే.. ఇప్పటికే కెప్టెన్‌గా ఉన్న రోహిత్ శర్మ రిటైర్మెంట్ ఇవ్వడంతో సీనియర్ అయిన కోహ్లీ జట్టులో ఉండాలని బీసీసీఐ భావిస్తోంది.

**ఇంకో 770 రన్స్ కొడితే**

అందుకే.. ఇంగ్లండ్ పర్యటనలో అనుభవజ్ఞుడైన అతడు జూనియర్లకు మార్గనిర్దేశనం చేయాలని మాజీలు సూచిస్తున్నారు. సో.. కోహ్లీ కూడా జట్టు ప్రయోజనాల దృష్ట్యా వీడ్కోలు నిర్ణయాన్ని వాయిదా వేసుకునేలా ఉన్నాడు. పైగా అతడు 10 వేల పరుగుల మైలురాయికి చేరువగా ఉన్నాడు. ఇంకో 770 రన్స్ కొడితే కోహ్లీ దిగ్గజాల సరసన చేరుతాడు. కాబట్టి.. మరికొన్ని రోజులు ఈ స్టార్ ఆటగాడు టెస్టుల్లో ఆడాలని అభిమానులు కోరుకుంటున్నారు. జూన్ 20న ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ పర్యటనకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా, రిషభ్ పంత్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశముంది.



# ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్‌లో శ్రద్ధా కపూర్.!

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. NTRNeel అంటూ రానున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు లొకేషన్స్‌లో ప్రశాంత్ నీల్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సినిమాను వచ్చే ఏడాది (2026) సమ్మర్ కానుకగా.. జూన్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇదిలావుంటే ఈ సినిమాలో కథానాయికకు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. సెకండ్ ఆఫ్‌లో ఇంపార్టెంట్ రోల్‌లో శ్రద్ధా కపూర్ నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈ సినిమాను ఎన్టీఆర్ కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచేలా రూపొందించాలని పట్టుదలగా ఉన్నారు. అందుకే, స్క్రిప్ట్ విషయంలో ఆయన చాలా సమయం తీసుకున్నారని సమాచారం. ఇప్పటివరకు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన చిత్రాలన్నింటిలోకి 'డ్రాగన్' అత్యుత్తమంగా ఉంటుందని అభిమానులు అంచనా వేస్తున్నారు.



# డబ్బింగ్ షురూ..

## ప్రభాస్ 'ది రాజా సాబ్' నుంచి లేటెస్ట్ అప్‌డేట్

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం రాజా సాబ్ . టాలీవుడ్ డైరెక్టర్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు సమాచారం. అయితే ఈ మూవీ నుంచి తాజాగా ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం, ప్రభాస్ వచ్చే వారం నుంచి తన పాత్రకు డబ్బింగ్ చెప్పడం ప్రారంభించనున్నట్లు తెలుస్తుంది. ప్రభాస్ అందుబాటులో ఉన్నంతసేపు అతడికోసం ప్రత్యేకంగా డబ్బింగ్ సెటప్‌ను కూడా ఏర్పాటు చేశారట. ప్రభాస్ మరికొన్ని రోజులు కేటాయిస్తే సినిమా షూటింగ్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తవుతాయని తెలుస్తోంది. అయితే షూటింగ్ ఆలస్యం అవ్వడం.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పెండింగ్ ఉండడంతో ఈ మూవీ విడుదల తేదీ ఎప్పుడు ప్రకటిస్తారా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. కాగా దీనిపై చిత్రబృందం క్లారిటీ ఇవ్వవలసి ఉంది. హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రిద్ధి కుమార్, సంజయ్ దత్ కీలక పాత్రల్లో మెరవనున్నారు.



# గ్లామర్ ట్రీట్‌తో కుర్రాళ్లను టెంప్ట్ చేస్తున్న దేత్తడి హారిక

దేత్తడి హారిక గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. యూట్యూబ్ ద్వారా వీడియోలు చేసి నేము, ఫేము రెండు కొట్టేసింది ఈ ముద్దుగుమ్మ. దేత్తడి హారిక బిగ్ బాస్ సీజన్ 4లో ఒక కంటెస్టెంట్ అని మనకి తెలిసిందే. హౌజ్‌లో తనదైన అల్లరి పనులతో టాప్ 5లో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది. 9 సెప్టెంబర్ 1997న తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఓ హిందూ కుటుంబంలో జన్మించింది ఈ చిన్నది. ఈమె అసలు పేరు అలేఖ్య హారిక. హైదరాబాద్ లో స్కూలింగ్ పూర్తిచేసింది. మెహదీపట్నంలో ఉన్నసెయింట్ ఆన్స్ కళాశాల నుంచి బ్యాచలర్ అఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ నుంచి డిగ్రీ పట్టా పొందింది. చిన్నప్పటి నుంచి డ్యాన్స్‌పై ఉన్న ఇష్టంతో కొరియోగ్రాఫర్ కావాలని కోరిక. 2015లో ఆమె హైదరాబాద్‌లోని అమెజాన్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ఎగ్జిక్యూటివ్‌గా చేరారు. ఇప్పుడు అలేఖ్యా హారిక హీరోయిన్ అవుతున్నారు. త్వరలో ఆవిడ వెండితెరకు పరిచయం అవుతున్న సంగతి తెలిసిందే. అందుకోసమే అనుకున్నట్టు కాస్త సన్నబడినట్టు ఉంది. దేత్తడి పిల్ల హారిక ఈ మధ్యకాలంలో హాట్ షో రెట్టింపు చేస్తోంది. సోషల్ మీడియా వేదికగా ఆమె షేర్ చేస్తున్న రెగ్యులర్ ఫోటో షూట్స్ వైరల్ అవుతున్నాయి. ఇది ఇలా ఉంటే తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫొటోస్ నెట్టింట క్రేజీ కామెంట్స్ తో చెక్కర్లు కొడుతున్నాయి.




# సంతానం 'డెవిల్స్ డబుల్ నెక్స్ లెవెల్' ట్రైలర్ విడుదల

తమిళ నటుడు సంతానం నటించిన 'డెవిల్స్ డబుల్ నెక్స్ట్ లెవెల్' (Devils Double Next Level) తెలుగు ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు మేకర్స్. ఈ సినిమా మే 16న విడుదల కాబోతుండగా.. 'డిల్లుకు దుడ్డు' సిరీస్‌లో రాబోతున్న నాల్గవ చిత్రం, ఈ సినిమాకు ఎస్.ప్రేమ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తుండగా.. గౌతమ్ వాసుదేవ్ మీనన్, సెల్వరాఘవన్, గీతికా తివారీ, యషికా ఆనంద్, కస్తూరి శంకర్, నిజల్గల్ రవి, మారన్, రాజేంద్రన్ వంటి నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ట్రైలర్ చూస్తుంటే.. సినిమాకు రివ్యూలు ఇస్తూ వాటిని ఫ్లాప్ చేస్తుంటాడు సంతానం. అయితే సంతానం రివ్యూ వలన నష్టపోయిన ఒక వ్యక్తి దెయ్యం అయ్యి అతడిపై పగబట్టి.. ఒక లూప్‌లో పడేస్తాడు. అయితే ఆ లూప్‌లో చిక్కుకుపోయిన సంతానం మొట్ట రాజేంద్రన్ బయటకి ఎలా వచ్చారు అనేది ఈ సినిమా కథని తెలుస్తుంది. కామెడీ హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది. ఈ చిత్రాన్ని ఆర్యా 'ది షో పీపుల్' మరియు వెంకట్ బోయనపల్లి 'నిహారికా ఎంటర్‌టైన్‌మెంట్' బ్యానర్‌లపై నిర్మించారు.

# బాక్సాఫీస్ వద్ద 'సింగిల్' ప్రభంజనం

## రెండు రోజుల్లోనే రికార్డు స్థాయి వసూళ్లు!



టాలీవుడ్ నటుడు శ్రీ విష్ణు నటించిన తాజా కామెడీ చిత్రం 'సింగిల్' బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. విడుదలైన రెండు రోజుల్లోనే ఈ చిత్రం భారీ వసూళ్లను రాబట్టింది. వీకెండ్ కావడంతో ఈ కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 'సింగిల్' చిత్రం మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ. 4.15 కోట్లు వసూలు చేయగా, రెండో రోజు ఏకంగా రూ. 7.05 కోట్లు రాబట్టింది. దీంతో రెండు రోజుల్లో ఈ చిత్రం మొత్తం రూ. 11.2 కోట్ల గ్రాస్ కలెక్షన్లను సాధించింది. ఈ కలెక్షన్లు శ్రీ విష్ణు కెరీర్‌లోనే అత్యధికంగా నమోదయ్యాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్‌లో కూడా థియేటర్లు నిండుగా ఉండటంతో చిత్ర యూనిట్ ఆనందం వ్యక్తం చేస్తోంది. అమెరికాలో కూడా ఈ చిత్రం రెండు రోజుల్లో $300k మార్క్‌ను దాటేసింది. వీకెండ్ ముగిసే నాటికి అర మిలియన్ డాలర్లను వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. 'బుక్ మై షో' ప్రకారం, విడుదలైన 24 గంటల్లోనే 80 వేలకు పైగా టిక్కెట్లు అమ్ముడయ్యాయి. ఇదే జోరు కొనసాగితే, ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మరిన్ని రికార్డులు సృష్టించడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492